జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 8 మార్చి 2026 సంపుటి : 1 సంచిక : 65 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భగ్గుమంటున్న సూరీడు

- మార్చి ప్రథమార్థంలోనే 40 డిగ్రీలు దాటిన టెంపరేచర్
- రాష్ట్రవ్యాప్తంగా క్రమేపీ పెరుగుతున్న ఎండలు
- మార్చి ప్రథమార్థంలోనే 40 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- ఎండలు మండుతున్న నేపథ్యంలో పలు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న నిపుణులు

2లో





## హద్దు మీరారు ఇది సిగ్గుచేటు

- మమతపై మోదీ ఫైర్
- రాష్ట్రపతి బంగాల్ పర్యటన
- ముర్ము ప్రోటోకాల్ వివాదంపై మోదీ స్పందన
- మమతపై ప్రధాని ఫైర్

2లో



## మమతపై నాకు ఎలాంటి ద్వేషం లేదు

- ఆమె నా చెల్లెలు లాంటిది
- మమతా బెనర్జీ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ప్రోటోకాల్‌తో పాటు సన్నాహాల్లో తలెత్తిన లోపాలను ఎత్తి చూపిన ముర్ము



## మహిళలపై విజయ్ వరాల జల్లు

- పెళ్లికి బంగారం, సిల్క్ చీర
- టీవీకే వరాల జల్లు
- మహిళల పెళ్లికి బంగారం, సిల్క్ చీర
- ఏటా 6 గ్యాస్ సిలిండర్లు

వివరాలు 3లో..

## హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం

- గణపతి లొంగిపోతే రక్షణ కల్పిస్తాం
- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు
- లొంగిపోయిన మావోయిస్టు పార్టీలోని కంప్యూటర్, సిగ్నల్ ఆపరేటర్లు
- 124 తుపాకులను పోలీసులకు అప్పగించిన లొంగిపోయిన మావోయిస్టులు



హైదరాబాద్

మావోయిస్టు లొంగుబాటుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో 130 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. మావోయిస్టులు 124 ఆయుధాలను అప్పగించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక రీజినల్ కమిటీ సభ్యుడు, పది మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 46 మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. 130 మందిలో - మిగతా2లో



## మహిళలు రంగాల్లో రాణించాలన్నదే
# ప్రభుత్వ ఆకాంక్ష

- మహిళలకు తెలంగాణ అత్యంత సురక్షిత రాష్ట్రం
- జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి
- మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడి
- మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చాం
- మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారు

హైదరాబాద్

మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్న సీఎం మనల్ని మనం సవరించుకోవాలని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయన్న సీఎం వాటిని కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ - మిగతా2లో






## మహిళల భద్రత కోసం ప్రత్యేక యాప్‌లు

- మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు
- అందుబాటులోకి పలు యాప్‌లు, టోల్‌ఫ్రీ నంబర్లు

హైదరాబాద్

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. ఉద్యోగాలు, వ్యాపారం, విద్య, సేవా రంగాలు ఇలా ప్రతి రంగంలోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. అయితే మరోవైపు మహిళలపై వేధింపులు, దాడులు, భద్రతా సమస్యలు కూడా సమాజంలో కనిపిస్తున్నాయి. ఉద్యోగం చేసే మహిళలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులు, దుకాణాల్లో పని చేసే మహిళలు, దినసరి కూలీలు ఇలా అనేక వర్గాలకు చెందిన మహిళలు బయటకు వెళ్లే సమయంలో భద్రతపై ఆందోళన చెందాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు ఇంటికి సురక్షితంగా చేరేవరకు కుటుంబ సభ్యులు ఆందోళలో ఉంటారు. ఈ పరిస్థితులను దృష్టిలో - మిగతా2లో

# మహిళలు రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష

-మొదటిపేజీ తరువాయి
శివధర్‌రెడ్డి, సినీ నటుడు సాయి దుర్గ తేజ్, మహిళా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారు**

మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉందని అన్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని, సమాజంలో మహిళలకు ఇబ్బందులు పెరిగిపోతున్నాయని, మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారని తెలిపారు.

**మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చాం**

మన కుటుంబ సభ్యులపై జరిగే వేధింపులను ఎలా భావిస్తామో, ఇతర మహిళల విషయంలో కూడా అదే విధంగా స్పందించాలని సీఎం కోరారు. కాలేజీలు, కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్ల వంటి ప్రదేశాల్లో మహిళల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, మహిళలపై వేధింపులు జరిగితే నిర్లక్ష్యం చేయడం కూడా ఒక రకంగా నేరమే అని పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చామని, ఇళ్ల కేటాయింపులు మహిళల పేరుతో వస్తున్నాయని అన్నారు. లక్షలాది మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌లో అమ్మే అవకాశం కల్పించామని వెల్లడించారు.

**తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రం**

హైటెక్ సిటీలో మహిళలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు




చేశామని, మహిళలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అమ్మే అవకాశం కల్పించామని సీఎం తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, పెట్రోల్ బంకులను మహిళాలను నిర్వహించే అవకాశాలు తీసుకవచ్చామని గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్రానికి మహిళా యూనివర్సిటీ తీసుకువచ్చామని తెలిపారు. జిల్లాల్లో మహిళా కలెక్టర్లు, ప్రభుత్వంలో ముఖ్య పదవుల్లో మహిళలకు ప్రధాన పాత్రను కల్పించామని, తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిద్దామమని అన్నారు. మహిళలు చదువుకొని, ఉద్యోగాలు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు.

"మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మనల్ని మనం సవరించుకోవాలి. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయి. మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉంది. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది"– రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి

# భగ్గుమంటున్న సూరీడు

రాష్ట్రం వ్యాప్తంగా భానుడు ఉగ్రరూపాన్ని దాల్చుతున్నాడు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరిగిపోతున్నాయి. మార్చి ప్రథమార్థంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. సెగలుకక్కుతున్న సూర్యుడి ప్రతాపానికి జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది తీవ్ర వడగాల్పులు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటిచింది. ఇప్పుడే ఎండలు ఈ స్థాయిలో ఉంటే ఏప్రిల్, మే మాసాల్లో పరిస్థితేంటని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం పది గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. నీడ పట్టున ఉన్నప్పటికీ వేడి సెగలు ముఖాలను తాకుతుంది. పగటి వేళల్లో జనం బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. దంచుతున్న ఎండల వల్ల చిరు వ్యాపారులతో పాటు ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు ఎండ తాకిడి మరోవైపు జనం బయటకి రాకపోవడంతో అమ్మకాలపై ప్రభావం పడుతోంది. గిరాకీలు రాక వాళ్ల ఉపాధిపైన తీవ్ర ప్రభావం చూపోతుంది.

**మార్చి ప్రథమార్థంలోనే దంచుతున్న ఎండలు**

మార్చి ప్రథమార్థంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో 36 నుంచి 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న ఒక్క రోజే మహాబూబ్?నగర్, భద్రాచలంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ 38.8, ఖమ్మం 38.6, నిజామాబాద్ 37.6, రామగుండం 37.6, హైదరాబాద్ 37, మెదక్ 36.6, హన్మకొండ 36, నల్గొండ 34 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గాలి దిశమార్చుకోవడం వల్లే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగాయని వాతావరణ శాఖ ప్రకటిచింది. తూర్పు గాలులు కాకుండా ఉత్తరాది నుంచి వీస్తున్న పొడిగాలుల వల్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వెల్లడిచింది. దీంతో సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. ఇవాళ, రేపు, ఎల్లుండి ఇదే పరిస్థితి కొనసాగుతుందని చెప్పింది. పదో తేదీ నుంచి తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అప్పుడు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి 2 డిగ్రీలు తగ్గే అవకాశం

## హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం

-మొదటిపేజీ తరువాయి
125 మంది ఛత్తీస్‌గఢ్, 4 తెలంగాణ, ఒకరు ఆంధ్రప్రదేశ్?కు చెందినవారు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఒక ×చీూాూా ాావీ+ రైఫిల్, (31) ూఖ-47 రైఫిళ్లు, (21) ×చీూాూా రైఫిళ్లు, (20) ాూా= రైఫిళ్లు, (18) 303 రైఫిళ్లు, 33 ఇతర తుపాకులను పోలీసులకు అప్పగించారు. డీజీపీ శివధర్ రెడ్డి, డీఐజీ సుమతిని సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. లొంగిపోయిన వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన చలసాని నవత, ఉత్తిమి అనిల్ కుమార్, కాశిపోగు భవాని, బడిసె ఉంగయ్య, మడవి ఆదిమె ఉన్నారు. మిగిలిని వారు చత్తీస్ఘడ్ రాష్ట్రానికి చెందిన వారున్నారు.

**మంచి జీవితం గడిపేలా కృషి**

భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయేలా పోలీసులు కృషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులు నక్సలైట్లలో ఒక నమ్మకాన్ని కల్పించారని, లొంగిపోయిన వాళ్లు మంచి జీవితం గడిపేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అహింసా పద్ధతిలోనే బ్రిటీషర్లపై పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్న చరిత్ర మనదని, హింస, ఆయుధాలతో పోరాటం ఒక్కటే పరిష్కారం కాదని గాంధీ చాటి చెప్పారని అన్నారు. అణ్వాయుధాలు ఉన్న దేశాలు కూడా ఇవాళ చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకుంటున్నాయని, ఇంకా అజ్ఞాతంలో ఉన్న నక్సలైట్లకు విజ్ఞప్తి చేస్తున్నానని, ప్రజలతో మమేకమై కలిసి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు.

**అమిత్ షా సూచించారు**

దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారన్న సీఎం తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారుని గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగింది చేస్తామని నక్సలైట్ నేతలతో చెప్పానని, నక్సలైట్ నేతల డిమాండ్లను కేంద్రహోంమంత్రితో చర్చించానని, లొంగిపోయిన వారి మెరుగైన జీవితానికి హామీ ఇవ్వాలని అమిత్ షా సూచించారని అన్నారు. అమిత్ షాతో చర్చల తర్వాత నక్సలైట్ నేతలతో మళ్లీ చర్చించానని, కేంద్రహోంమంత్రితో చర్చల సందేశాన్ని నక్సలైట్ నేతలకు వివరించానని, తమ చర్చల అనంతరం ఒకేసారి 130 మంది మావోయిస్టులు లొంగిపోయారని అన్నారు. ఒకేసారి ఇంతమంది మావోయిస్టులు ఏ రాష్ట్రంలోనూ లొంగిపోలేదని, ఇప్పటివరకు తెలంగాణలో 700 మంది మావోయిస్టులు లొంగిపోయారని వివరించారు.

**హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం**

లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్యాకేజీతో పాటు ఆరోగ్య భద్రత కార్డు కల్పిస్తామన్న రేవంత్ రెడ్డి నిమ్స్ వంటి ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు పొందే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తామని చెప్తున్నామని, ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో భూమి లభ్యత కష్టంగా ఉన్నందున సాగుభూమి ఇవ్వటంపై హామీ ఇవ్వలేనని, రాష్ట్రంలో హింసకు తావులేదని, అక్రమంగా ఆయుధాలు కలిగి ఉంటే సహించేది లేదని పేర్కొన్నారు. "అజ్ఞాతంలో ఉన్న గణపతితో సహా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. గణపతికి ఆరోగ్యం బాగా లేదని తెలిసింది. ఆయన కూడా లొంగిపోవాలి. గణపతి లొంగిపోతే ఆయనకు రక్షణ కల్పిస్తామని హామీ ఇస్తున్నా. సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీలో ఉన్న వాళ్లు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి. అందరూ కలిసి వస్తే తెలంగాణను పునర్నిర్మించుకుందాం. గూడేలు, తండాల్లో ఉన్నవారి మెరుగైన జీవితానికి కృషి చేద్దాం. ఆదివాసీ, గిరిజనుల ఆర్థికస్థోమత పెరిగేలా మేం కృషి చేస్తున్నాం."– రేవంత్ రెడ్డి, సీఎం

**రాజకీయాల్లోకి రావచ్చు**

ఎత్తివేయగలిగే కేసులుంటే ప్రభుత్వం సానుకూలంగా ఉందని, కేసులు ఎత్తివేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని, చట్టపరంగా ఎత్తివేయడానికి అవకాశమున్న కేసులను ఎత్తివేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. తీవ్రమైన నేరాలు ఉంటే ప్రభుత్వాలు ఎత్తివేస్తే కోర్టులు ఊరుకోవని అన్నారు. వ్యక్తులు, వారిపై ఉన్న నేరాల తీవ్రతనుబట్టి పరిశీలిస్తామని, సాధారణ వ్యక్తుల చేతిలో ఆయుధాలు వద్దనేది ప్రభుత్వ పాలసీ అని, లొంగిపోయిన వాళ్లు రాజకీయాల్లోకి వస్తామన్నా స్వాగతిస్తామని తెలిపారు. కొందరు ఇప్పటికే రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులు అయ్యారని, సీతక్కలాంటి వాళ్లు రాష్ట్రమంత్రి కూడా అయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చేవాళ్లు పీసీసీని కలిసి ఆసక్తి తెలియజేయవచ్చని అన్నారు.



దర్శించండి
తరించండి
శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, ధర్మపురి, జగిత్యాల జిల్లా.
శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములు (జాతర) ఆహ్వానము
తేది: 27.02.2026 నుండి 11.03.2026 వరకు అత్యంత వైభవముగా జరుగును

బ్రహ్మోత్సవముల ముఖ్య కార్యక్రమములు

తేది: 28.02.2026 శనివారము రోజున "శ్రీస్వామి వారల కళ్యాణోత్సవములు"
తేది: 03.03.2026 మంగళవారం రోజున చంద్రగ్రహణం సందర్భంగా ఉ.6.00గం.ల నుండి 7.00గం.ల వరకు "శ్రీలక్ష్మీ (యోగ) నర్సింహస్వామి వారి డోలోత్సవము"
తేది:04.03.2026 బుధవారం రోజున మ.3.00గం.లకు కోనేరు (బ్రహ్మపుష్కరిణిలో) "శ్రీఉగ్ర నర్సింహస్వామి వారి తెప్పోత్సవము, డోలోత్సవము"
తేది: 05.03.2026 గురువారం రోజున మ.3.00గం.లకు కోనేరు (బ్రహ్మపుష్కరిణిలో) "శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవము, డోలోత్సవము"
తేది: 08.03.2026 ఆదివారం రోజున మ.3.00గం.లకు "రథోత్సవము"
తేది:09.03.2026 సోమవారం నుండి 11.03.2026 బుధవారము వరకు రా.9.00గం.లకు శ్రీ స్వామి వారల ఏకాంతోత్సవములు

ముఖ్య అతిథి: మాన్యశ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు

ఇట్టి బ్రహ్మోత్సవములలో పాల్గొను విశిష్ఠ అతిథులు :
గౌ॥శ్రీమతి కొండ సురేఖగారు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయశాఖ మాత్యులు
గౌ॥శ్రీ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, రాష్ట్ర ఎస్టీ,ఎస్సీ సంక్షేమ శాఖామాత్యులు
గౌ॥శ్రీ గడ్డం వంశీకృష్ణగారు, పార్లమెంట్ సభ్యులు, పెద్దపల్లి

గమనిక: బ్రహ్మోత్సవములు (జాతర) సందర్భముగా ప్రతిరోజు స్థానిక ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం, రైస్‌మిల్లర్స్, దాతలు మరియు స్వచ్ఛంద సంస్థలు, భక్తుల సహాయ సహకారములతో ఉచిత అన్నదానము జరుపబడును. ఇట్టి అన్నదానమునకు తమ వంతు ధన, వస్తు రూపేణా విరాళములు చెల్లించి రశీదు పొందగలరని కోరుచున్నాము.

శ్రీ జక్కు రవీందర్, అధ్యక్షులు
ధర్మకర్తలు:
శ్రీ బొల్లారపు పోచయ్య, శ్రీగుడ్ల రవీందర్, శ్రీ మందుల మల్లేష్, శ్రీ నేదునూరి శ్రీధర్
శ్రీ రావర్తి సాయికిరణ్, శ్రీ స్థంభంకాడి గణేష్, శ్రీ సంబెట తిరుపతి.
శ్రీమతి వొజ్జల సౌజన్య, శ్రీ అవ్వ సుధాకర్, శ్రీ నేరెళ్ల శ్రీనివాసాచారి (ఎక్స్అఫిషియో మెంబర్)
అర్చకులు & సిబ్బంది
సహాయ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి)
జారీ చేసినవారు: సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం


## మహిళల భద్రత కోసం ప్రత్యేక యాప్‌లు

-మొదటిపేజీ తరువాయి
ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి. మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే కొన్ని టోల్‌ఫ్రీ నంబర్లను అందుబాటులో ఉంచారు. 100, 181, 1098 వంటి అత్యవసర నంబర్ల ద్వారా మహిళలు తక్షణ సహాయం పొందవచ్చు. గృహహింస, బాలికలపై జరుగుతున్న అన్యాయాల వంటి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వీటిని వినియోగించవచ్చు. పోలీస్ స్టేషన్లలో 24 గంటల పాటు సిబ్బంది సేవలు అందిస్తూ ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఈ సేవల ద్వారా మహిళలకు తక్షణ స్పందన అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

**ఉమ్మడి పెద్దపల్లి జిల్లాలో మహిళల పరిస్థితి**

ఉమ్మడి పెద్దపల్లి జిల్లాలో దాదాపు 13.65 లక్షల మంది మహిళలు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది విద్యార్థినులు, ఉద్యోగినులు, కూలీలు ఉన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పని చేసే మహిళలు ప్రతి రోజూ ఇంటి నుంచి కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ ప్రయాణాల్లో కొన్ని సందర్భాల్లో వేధింపులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో సుమారు 18 వేల స్వశక్తి సంఘాలు ఉన్నాయి. అలాగే సుమారు 2.5 లక్షల మంది మహిళలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్నారు. కళాశాలలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు దాదాపు 2 లక్షల వరకు ఉన్నారు. రహదారులు, బస్టాప్‌లు, ప్రయాణ సమయంలో వేధింపులు ఎదురయ్యే అవకాశాలు ఉండటంతో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు అవసరమవుతున్నాయి.

112 యాప్ – అత్యవసర సహాయం మహిళల భద్రత కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన ముఖ్యమైన యాప్‌లలో 112 ఒకటి. ఈ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించవచ్చు. హోమ్ స్క్రీన్‌లో కనిపించే ఎస్‌వోఎస్ (ఎస్?ఓఎస్) బటన్‌ను నొక్కగానే ఆపదలో ఉన్నట్లు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సంకేతం వెళ్తుంది. ఈ యాప్‌లో కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల ఫోన్ నంబర్లను ముందుగానే నమోదు చేసుకోవచ్చు. అత్యవసర పరిస్థితిలో ఎస్?ఓఎస్ బటన్ నొక్కగానే పోలీసులకు మాత్రమే కాకుండా

# మహిళలపై విజయ్ వరాల జల్లు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ రాష్ట్ర మహిళలపై తమిళగ వెట్రి కళగం (ఎఖ) అధ్యక్షుడు విజయ్ హామీల వర్షం కురిపించారు. ఎఖ అధికారంలోకి వస్తే ఏడాది 6 గ్యా+ సిలిండర్లతోపాటు అరవై ఏళ్లలోపు ఉన్న మహిళలందరికీ ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పెళ్లి కానుకగా 8 గ్రాముల బంగారం ఒక సిల్క్ చీర అందిస్తామని విజయ్ తెలిపారు.
మామల్లపురంలో టీవీకే ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో పాల్గొన్న విజయ్ మహిళల కోసం పలు హామీలను ప్రకటించారు. స్కూల్ డ్రాపౌట్‌లను తగ్గించేందుకు విద్యార్థుల తల్లులకు లేదా సంరక్షకులకు ఏడాదికి 15వేల ఆర్థిక సాయం చేస్తామని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో టీవీకే అధ్యక్షుడు విజయ్ చేసిన వాగ్దానాలు ఇవే!
మహిళలు, పిల్లల రక్షణ కోసం ప్రత్యేక విభాగం
మహిళలు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక విభాగం సృష్టిస్తాం. అలాగే ఆ విభాగం నా ప్రత్యక్ష నియంత్రణ, పర్యవేక్షణలోనే ఉంటుంది. మహిళల భద్రతలో రాజీపడేది లేదు. ఇదే మా ఎన్నికల తొలి వాగ్దానం.
మహిళా పథకం
60 సంవత్సరాల వయసున్న మహిళలందరికి నెలకు రూ. 2,500 ఇస్తామని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఇది వర్తించదు
అన్నపూర్ణి సూపర్ సిక్స్ పథకం
ఈ పథకం కింద, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 6 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాం.
ఒక పౌండ్ బంగారు పథకం
యువతుల పెళ్లిళ్లకు 8 గ్రాముల (ఒక పౌండ్) బంగారం, పట్టు చీర కానుకగా ఇస్తాం
కామరాజ్ విద్యా హామీ పథకం
1 నుంచి 12వ తరగతి వరకు ఏ బిడ్డ కూడా చదువు మానేయకుండా చూసుకోవడానికి ప్రతి తల్లి లేదా సంరక్షకుడికి ఏటా రూ. 15 వేల ఆర్థిక సహాయం
ఉచిత బస్సు ప్రయాణం
రాష్ట్ర రవాణాలో అన్ని రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. దీని ద్వారా, తమిళనాడు మొత్తం ప్రయాణించవచ్చు. అలాగే ఆర్టీసీ బస్సులను



పెంచుతాం
మహిళలపై నేరాలను ఉపేక్షించం
మహిళలపై నేరాలు జరగకుండా చూసుకోవాలి. మహిళలపై నేరాలను అస్సలు ఉపేక్షించం. మహిళల భద్రత కోసం 'రాణి వేలునాచియార్ ఫోర్స్' ఏర్పాటు చేస్తాం. ఇందులోని మహిళలు మఫ్టీలో ఉంటూ రద్దీ ప్రదేశాల్లో రక్షణ కల్పిస్తారు. ఇలాంటి దళాలను రాష్ట్రవ్యాప్తంగా 500 బృందాలు ఏర్పాటు చేస్తాం
ఫాస్ట్ ట్రాక్ మహిళా కోర్టులు
మహిళలపై జరిగే క్రిమినల్ కేసులను విచారించి న్యాయం అందించడానికి 'అంజలై అమ్మల్ ఫాస్ట్ ట్రాక్ మహిళా కోర్టులు' ఏర్పాటు చేస్తాం. ఈ 'ఫాస్ట్ ట్రాక్' కోర్టులలో మహిళలపై ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండవు. విచారణ సక్రమంగా నిర్వహించి, త్వరగా తీర్పు వచ్చేందుకు కృషి చేస్తాం
ఉచిత శానిటరీ ప్యాడ్‌లు
రేషన్ దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ప్రజా పంపిణీ ప్రదేశాల ద్వారా మహిళలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్‌లు అందిస్తాం
లయన్ ఉమెన్స్ డెవలప్‌మెంట్ స్కీమ్
మహిళలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తాం. స్త్రీల స్వయం సహాయక బృందాలకు బకాయిపడిన రుణాలను తిరిగి చెల్లిస్తాం. స్వయం సహాయక సంఘాల నుంచి రిజిస్టర్డ్ సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థలు (మీవీజులు)గా మారిన వాళ్లకు ఏటా రూ. 5 లక్షలు ఇస్తాం. ఇందులో 100% సబ్సిడీ ఉంటుంది
మాతృమూర్తి బంగారు ఉంగరం పథకం
తమిళనాడులో జన్మించిన ప్రతి బిడ్డకు ప్రభుత్వం ఆశీర్వాదంగా బంగారు ఉంగరం అందిస్తాం. 'బేబీ వెల్‌కమ్ కిట్' కూడా ఇస్తాం. ఇందులో పోషకాహార ఉత్పత్తులు, చిన్నారులకు కావాల్సిన డ్రెస్సులు, నాణ్యమైన సబ్బులు, బేబీ ఆయిల్, బేబీ పౌడర్, బేబీ దోమల వల, బొమ్మలు, న్యాప్‌కిన్లు, డైపర్‌లు ఉంటాయి.

## 'హద్దు మీరారు, ఇది సిగ్గుచేటు'

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బంగాల్ పర్యటనలో తలెత్తిన ప్రోటోకాల్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. సిలిగుడిలో నిర్వహించిన అంతర్జాతీయ సంతాల్ ఆదివాసీ సదస్సులో పాల్గొనేందుకు ముర్ము బంగాల్ వెళ్లగా ఆమెకు స్వాగతం పలకడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎవరూ హాజరుకాలేదు. దీనిపై మోదీ స్పందించారు. ఇది సిగ్గుచేటని, బంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని పరిమితులను దాటిందని ఆరోపించారు. ఈ మేరకు ముర్ము మాట్లాడిన వీడియోను షేర్ చేస్తూ ఎక్స్?లో ట్వీట్ వేశారు.
'ఇది సిగ్గుచేటు. అసాధారణ చర్య. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సంఘటనతో కలత చెందారు. గిరిజన సమాజానికి చెందిన రాష్ట్రపతి జీ వ్యక్తం చేసిన ఆవేదన భారతీయులందరికీ విచారం కలిగించింది. సంతాల్ సంస్కృతి వంటి ముఖ్యమైన అంశాన్ని బంగాల్ ప్రభుత్వం చాలా తేలికగా తీసుకోవడం దురదృష్టకరం. రాష్ట్రపతి కార్యాలయం రాజకీయాలకు అతీతమైనది. ఈ కార్యాలయం పవిత్రతను ఎల్లప్పుడూ గౌరవించాలి' అని మోదీ ట్వీట్?లో రాసుకొచ్చారు. కాగా, ఇవాళ సిలిగుడిలో అంతర్జాతీయ సంతాల్ ఆదివాసీ సదస్సుకు ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అక్కడ కాంక్లేవ్ నిర్వహించేందుకు అధికారులు చివరి నిమిషంలో అనుమతి రద్దు చేశారు. ప్రజలు భారీగా గుమిగూడే అవకాశం ఉందన్న భద్రతా కారణాలను చూపుతూ వేదికను డార్జిలింగ్‌కు మార్చారు. ఈ అంశంపై స్థానికుల ఎదుటే ముర్ము అసహనం వ్యక్తంచేశారు. ప్రోటోకాల్‌తో పాటు సన్నాహాల్లో తలెత్తిన లోపాలను ముర్ము ఎత్తి చూపారు. తాను రాష్ట్రానికి బంగాల్?కు వెళ్లినప్పుడు ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికేందుకు సీఎం మమతా కానీ, కనీసం ఆ రాష్ట్ర మంత్రులు కానీ రాలేదని, కేవలం మేయర్ మాత్రమే వచ్చారని అన్నారు. సిలిగుడిలో అయిదు లక్షల మంది ప్రజలు తరలివచ్చినా సరిపోయేంత స్థలం ఉందని చెప్పారు. సదస్సు చప్పగా జరగాలని, ఆదివాసీలు ఎవరూ అక్కడకు రావద్దనే ఉద్దేశంతోనే అలా చేశారని మండిపడ్డారు. మమతతో తనకు ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన చెలెల్లు లాంటిదని వ్యాఖ్యానించారు.

## మమతపై నాకు ఎలాంటి ద్వేషం లేదు

బంగాల్‌లోని సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. సిలిగుడిలో అంతర్జాతీయ సంతాల్ ఆదివాసీ సదస్సుకు ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అక్కడ కాంక్లేవ్ నిర్వహించేందుకు అధికారులు చివరి నిమిషంలో అనుమతి రద్దు చేశారు. ప్రజలు భారీగా గుమిగూడే అవకాశం ఉందన్న భద్రతా కారణాలను చూపుతూ వేదికను డార్జిలింగ్‌కు మార్చారు. ఈ అంశంపై స్థానికుల ఎదుటే ముర్ము అసహనం వ్యక్తంచేశారు. ప్రోటోకాల్‌తో పాటు సన్నాహాల్లో తలెత్తిన లోపాలను ముర్ము ఎత్తి చూపారు. తాను రాష్ట్రానికి బంగాల్?కు వెళ్లినప్పుడు ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికేందుకు సీఎం మమతా కానీ, కనీసం ఆ రాష్ట్ర మంత్రులు కానీ రాలేదని, కేవలం మేయర్ మాత్రమే వచ్చారని అన్నారు. సిలిగుడిలో అయిదు లక్షల మంది ప్రజలు తరలివచ్చినా సరిపోయేంత స్థలం ఉందని చెప్పారు. సదస్సు చప్పగా జరగాలని, ఆదివాసీలు ఎవరూ అక్కడకు రావద్దనే ఉద్దేశంతోనే అలా చేశారని మండిపడ్డారు. మమతతో తనకు ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన చెలెల్లు లాంటిదని వ్యాఖ్యానించారు.
మరోవైపు, ఈ విషయంపై ప్రధానిమోదీ కూడా స్పందించారు. "రాష్ట్రపతి వ్యక్తం చేసిన బాధ, వేదన భారతదేశ ప్రజల మనస్సుల్లో అపారమైన విచారాన్ని కలిగించింది. బంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం నిజంగా అన్ని పరిమితులను దాటింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానానికి వారి పరిపాలన బాధ్యత వహిస్తుంది" అని ప్రధాని మోదీ ఎక్స్?లో ట్వీట్ చేశారు.

# భారత తొలి మహిళా ఫొటో జర్నలిస్ట్- సవాళ్లను అధిగమించి సత్తా చాటిన హోమీ

'తిరిగి పొందడానికి ఇవ్వండి' (గివ్ టు గెయిన్) అనే థీమ్‌తో ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను జరుపుకోనున్నారు. మహిళలు అభ్యున్నతి కోసం పరస్పర సహకారాన్ని అందించుకోవాలి అనేది ఈ థీమ్ లక్ష్యం. ఇప్పుడైతే మనం మహిళల పరస్పర సహకారం గురించి మాట్లాడుకుంటున్నాం. కానీ ఫొటో జర్నలిజంలో మహిళలకు ఏమాత్రం ప్రోత్సాహం లేని 1930వ దశకంలో ఒక 17 ఏళ్ల యువతి సాహసోపేతంగా కెరీర్‌ను మొదలుపెట్టింది. గాంధీ నుంచి నెహ్రూ దాకా ఎంతోమంది ప్రముఖులను తన కెమెరాలో బంధించింది. మన దేశంలోనే మొట్టమొదటి మహిళా ఫొటో జర్నలిస్ట్‌గా చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకుంది. ఇంతకీ ఆమె ఎవరు? ఫొటో జర్నలిజాన్నే వృత్తిగా ఎందుకు ఎంచుకుంది? కెరీర్‌లో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంది? ఆ మహిళామణి తీసిన ఐకానిక్ ఫొటోలు ఏమిటి? అనే వివరాలతో మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా కథనమిది.

**ముంబయిలో జననం**

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో 1913 డిసెంబర్ 9న ఓ పార్సీ కుటుంబంలో ఒక ఆడపిల్ల జన్మించింది. ఆ పాపకు హోమీ వ్యారావాలా అని పేరు పెట్టారు. ఆమె తండ్రి ఒక ట్రావెలింగ్ థియేటర్ కంపెనీలో ఉద్యోగం చేసేవారు. దీంతో ఆయన నిత్యం దేశంలోని వివిధ నగరాలు తిరగాల్సి వచ్చేది. ఈ కారణంతో హోమీ వ్యారావాలా చదువు దెబ్బతింది. ఇక ఆ సమయానికి ముంబయిలోని స్కూళ్లలో ఆడపిల్లల అడ్మిషన్లు చాలా తక్కువగా ఉండేవి. అయినా హోమీ ప్రతిరోజూ స్కూలుకు వెళ్లేది. పాఠశాల దశలో రుతుక్రమం సమయంలో ఆమె ఇతరుల నుంచి చాలా అవమానాలను ఎదుర్కోవాల్సి వచ్చింది.
17 ఏళ్ల వయసులోనే ఫొటో జర్నలిజంలోకి ఎంట్రీ
కాలం వేగంగా గడిచిపోయింది. హోమీ వ్యారావాలా బీఏ చేశాక, ప్రసిద్ధ జేజే స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చేరారు. అక్కడ పెయింటింగ్‌లో డిప్లొమా కోర్సు చేశారు. ఈ కోర్సు చేస్తుండగానే, ఆమెకు ఫొటోగ్రఫీపై ఆసక్తి ఏర్పడింది. సరిగ్గా అదే సమయంలో మాణిక్‌షా జంషెడ్‌జీ వ్యారావాలాతో పరిచయం కూడా ఏర్పడింది. మాణిక్‌షా ఆ సమయానికే ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేసేవారు. హోమీ, మాణిక్‌షా కలిసిన ప్రతిసారీ ఫొటోగ్రఫీ నైపుణ్యాల గురించే చర్చించుకునేవారు. ఈనేపథ్యంలో 1930లో ముంబయిలో ఫొటో జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ను హోమీ వ్యారావాలా ఆరంభించారు. ఆ సమయానికి ఆమె వయసు 17 ఏళ్లే. దీంతో హోమీ వ్యారావాలా తీసిన ఫొటోలు మాణిక్‌షా పేరుతో పత్రికల్లో పబ్లిష్ అయ్యేవి.

**మహిళా జర్నలిస్టులను సీరియస్‌గా తీసుకోలేదు : హోమీ**

"నేను ఫొటో జర్నలిస్టుగా కెరీర్‌ను ఆరంభించే సమయానికి (1930వ దశకం), ఈ సమాజం మహిళా జర్నలిస్టులను సీరియస్‌గా తీసుకోలేదు. మహిళలు స్వేచ్ఛగా ప్రతిచోటా తిరగాలని నాటి సమాజం కోరుకోలేదు. నేను చీర ధరించి, చేతిలో కెమెరాతో కనిపిస్తే జోక్ చేస్తున్నానని జనం భావించేవారు. ఆ ప్రతికూల పరిస్థితులు కూడా నాకు కలిసొచ్చాయి. ఫలితంగా కీలకమైన ప్రాంతాలకు వెళ్లి ఫొటోలు తీసే అవకాశం నాకు లభించింది. నేను తీసిన ఫొటోలు పత్రికల్లో పబ్లిష్ అయ్యాక, జనానికి నా పని విలువ అర్థమైంది. నేను చేస్తున్న పని ఎలాంటిదో వాళ్లకు తెలిసొచ్చింది" అని హోమీ వ్యారావాలా చెప్పిన వ్యాఖ్యలను దల్డా-13 అనే డాక్యుమెంటరీలో పొందుపరిచారు.

**హోమీ వ్యారావాలా తీసిన స్పెషల్ ఫొటోలు**

ఇక 1941లో మాణిక్‌షాతో హోమీ వ్యారావాలాకు పెళ్లి జరిగింది. అనంతరం దిల్లీలోని బ్రిటీష్ హైకమిషన్‌లో హోమీ వ్యారావాలాకు ఉద్యోగ అవకాశం లభించింది. దీంతో వారిద్దరు 1942లో ముంబయి నుంచి దిల్లీకి వెళ్లిపోయారు. ఆ సమయానికి భారత స్వాతంత్ర్య సంగ్రామం అత్యంత కీలక దశలో ఉంది. ఈ తరుణంలో గాంధీజీ, నెహ్రూ, సర్దార్ పటేల్, చర్చిల్, లార్డ్ మౌంట్‌బాటన్, కస్తూర్బా, అబ్దుల్ గఫార్ ఖాన్, మహ్మద్ అలీ జిన్నా వంటి ప్రముఖుల ఫొటోలను తీయడం ద్వారా హోమీ వ్యారావాలా ఫేమస్ అయ్యారు. 1945 సెప్టెంబరు 2న రెండో ప్రపంచ యుద్ధం ముగిసే వరకు భారత్‌లోని ప్రధాన నగరాల్లో పౌర రక్షణ సమస్యలపై ఫొటోలు తీసే బాధ్యతను హోమీ వ్యారావాలాకు బ్రిటీష్ హైకమిషన్ ఇచ్చింది. మరోవైపు హోమీ వ్యారావాలా భర్త మాణిక్‌షా ఆన్ లుకర్ అనే మ్యాగజైన్‌లో పనిచేసేవారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, హోమీ వ్యారావాలా తీసిన నెహ్రూ, ఇందిరా గాంధీల ఫొటోలు యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. 1956లో లైఫ్ మ్యాగజైన్ కోసం సిక్కింలోని నాథు లా పాస్ నుంచి దలైలామా సంప్రదాయ దుస్తులలో భారతదేశంలోకి ప్రవేశిస్తున్న ఫొటోను హోమీ తీశారు. ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**భర్త చనిపోగానే హోమీ రిటైర్**

హోమీ వ్యారావాలా భర్త మాణిక్‌షా 1969లో చనిపోయారు. దీంతో 1970లో ఫొటో జర్నలిజం నుంచి హోమీ రిటైర్ అయ్యారు. ఫొటో జర్నలిజంలో నైతిక విలువలు పతనం కావడాన్ని చూసి ఆమె బాధపడ్డారు. అందుకే ఇంకా ఆ ప్రొఫెషన్‌లో కొనసాగడం సబబు కాదని హోమీ భావించారు. 1989లో క్యాన్సర్‌తో హోమీ వ్యారావాలా కుమారుడు ఫరూక్ మరణించారు. అనంతరం ఆమె గుజరాత్‌లోని వడోదరకు వెళ్లి, అక్కడే ఒక చిన్న ఫ్లాట్‌లో జీవితాన్ని గడిపారు. హోమీ వ్యారావాలా 2010లో తన విలువైన ఫొటోల కలెక్షన్‌ను దిల్లీలోని అల్కాజీ ఫౌండేషన్ ఫర్ ది ఆర్ట్స్‌కు విరాళంగా ఇచ్చారు. 2011లో ఆమెను భారత ప్రభుత్వం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. 98 సంవత్సరాల వయసులో వడోదరలో 2012 జనవరి 15న హోమీ వ్యారావాలా కన్నుమూశారు.

**మరణించాక కూడా మర్చిపోని ప్రపంచం**

మరణం అనంతరం 2012 జులై 6 నుంచి 2013 జనవరి 14 వరకు న్యూయార్క్‌లోని రూబిన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్‌లో హోమీ ఫొటోలతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు.
2017 డిసెంబరు 9న ఆమె 104వ జయంతి వేళ ప్రత్యేక డూడుల్‌ను గూగుల్ ప్రదర్శించింది. ఫస్ట్ లేడీ ఆఫ్ ది లెన్స్‌గా ఆమెను కీర్తించింది. హోమీ వ్యారావాలాను కొందరు దల్డా-13 అని కూడా పిలిచేవారు. ఎందుకంటే, దిల్లీలో ఉండగా ఆమె వినియోగించిన కారు నంబరు ణూాణూ-13. జమైకాకు చెందిన ఓ సినీ నిర్మాత హోమీపై నిర్మించిన డాక్యుమెంటరీకి దల్డా-13 అనే పేరునే పెట్టడం విశేషం.


**ఆ ఫొటోలు తీసే ఛాన్స్ దొరకనందుకు హోమీ బాధపడ్డారు**

"2005 సంవత్సరంలో హోమీ వ్యారావాలా 92 ఏళ్ల వయసులో ఉండగా నేను వెళ్లి కలిశాను. 1948 జనవరి 30న దిల్లీలోని బిర్లా హౌస్‌లో మహాత్మా గాంధీ హత్య జరిగిన టైంలో అక్కడ లేకపోవడమే తనకు జీవితంలో ఉన్న ఏకైక బాధ అని ఆమె నాకు చెప్పారు. నెహ్రూ ఫొటోలను తీయడం తనకు చాలా ఇష్టమని హోమీ తెలిపారు. నెహ్రూ చాలా మంచి నటుడని ఆమె అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి ప్రముఖుల ఫొటోల్లో చాలా వరకు ఆమె తీసినవే ఉంటాయి. నెహ్రూ, సర్దార్ పటేల్, మహాత్మా గాంధీల సింగిల్, జాయింట్ ఫొటోలన్నీ హోమీనే తీశారు" అని సీనియర్ జర్నలిస్ట్ రతిన్ దాస్ పేర్కొన్నారు.భారత తొలి మహిళా ఫొటో జర్నలిస్ట్- సవాళ్లను అధిగమించి సత్తా చాటిన హోమీ- గాంధీ నుంచి నెహ్రూ దాకా ప్రముఖులందరి ఫొటోలు క్లిక్!
17 ఏళ్ల వయసులోనే ఫొటో జర్నలిజంలోకి హోమీ వ్యారావాలా- మన దేశంలో తొలిసారిగా ఈ వృత్తిని స్వీకరించింది ఆమెనే-పద్మ విభూషణ్‌తో సత్కరించిన భారత్

'తిరిగి పొందడానికి ఇవ్వండి' (గివ్ టు గెయిన్) అనే థీమ్‌తో ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను జరుపుకోనున్నారు. మహిళలు అభ్యున్నతి కోసం పరస్పర సహకారాన్ని అందించుకోవాలి అనేది ఈ థీమ్ లక్ష్యం. ఇప్పుడైతే మనం మహిళల పరస్పర సహకారం గురించి మాట్లాడుకుంటున్నాం. కానీ ఫొటో జర్నలిజంలో మహిళలకు ఏమాత్రం ప్రోత్సాహం లేని 1930వ దశకంలో ఒక 17 ఏళ్ల యువతి సాహసోపేతంగా కెరీర్‌ను మొదలుపెట్టింది. గాంధీ నుంచి నెహ్రూ దాకా ఎంతోమంది ప్రముఖులను తన కెమెరాలో బంధించింది. మన దేశంలోనే మొట్టమొదటి మహిళా ఫొటో జర్నలిస్ట్‌గా చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకుంది. ఇంతకీ ఆమె ఎవరు? ఫొటో జర్నలిజాన్నే వృత్తిగా ఎందుకు ఎంచుకుంది? కెరీర్‌లో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంది? ఆ మహిళామణి తీసిన ఐకానిక్ ఫొటోలు ఏమిటి? అనే వివరాలతో మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా కథనమిది.
ముంబయిలో జననం
మహారాష్ట్ర రాజధాని ముంబయిలో 1913 డిసెంబర్ 9న ఓ పార్సీ కుటుంబంలో ఒక ఆడపిల్ల జన్మించింది. ఆ పాపకు హోమీ వ్యారావాలా అని పేరు పెట్టారు. ఆమె తండ్రి ఒక ట్రావెలింగ్ థియేటర్ కంపెనీలో ఉద్యోగం చేసేవారు. దీంతో ఆయన నిత్యం దేశంలోని వివిధ నగరాలు తిరగాల్సి వచ్చేది. ఈ కారణంతో హోమీ వ్యారావాలా చదువు దెబ్బతింది. ఇక ఆ సమయానికి ముంబయిలోని స్కూళ్లలో ఆడపిల్లల అడ్మిషన్లు చాలా తక్కువగా ఉండేవి. అయినా హోమీ ప్రతిరోజూ స్కూలుకు వెళ్లేది. పాఠశాల దశలో రుతుక్రమం సమయంలో ఆమె ఇతరుల నుంచి చాలా అవమానాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. 17 ఏళ్ల వయసులోనే ఫొటో జర్నలిజంలోకి ఎంట్రీ కాలం వేగంగా గడిచిపోయింది. హోమీ వ్యారావాలా బీఏ చేశాక, ప్రసిద్ధ జేజే స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చేరారు. అక్కడ పెయింటింగ్‌లో డిప్లొమా కోర్సు చేశారు. ఈ కోర్సు చేస్తుండగానే, ఆమెకు ఫొటోగ్రఫీపై ఆసక్తి ఏర్పడింది. సరిగ్గా అదే సమయంలో మాణిక్‌షా జంషెడ్‌జీ వ్యారావాలాతో పరిచయం కూడా ఏర్పడింది. మాణిక్‌షా ఆ సమయానికే ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేసేవారు. హోమీ, మాణిక్‌షా కలిసిన ప్రతిసారీ ఫొటోగ్రఫీ నైపుణ్యాల గురించే చర్చించుకునేవారు. ఈనేపథ్యంలో 1930లో ముంబయిలో ఫొటో జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ను హోమీ వ్యారావాలా ఆరంభించారు. ఆ సమయానికి ఆమె వయసు 17 ఏళ్లే. దీంతో హోమీ వ్యారావాలా తీసిన ఫొటోలు మాణిక్‌షా పేరుతో పత్రికల్లో పబ్లిష్ అయ్యేవి.
మహిళా జర్నలిస్టులను సీరియస్‌గా తీసుకోలేదు : హోమీ
"నేను ఫొటో జర్నలిస్టుగా కెరీర్‌ను ఆరంభించే సమయానికి (1930వ దశకం), ఈ సమాజం మహిళా జర్నలిస్టులను సీరియస్‌గా తీసుకోలేదు. మహిళలు స్వేచ్ఛగా ప్రతిచోటా తిరగాలని నాటి సమాజం కోరుకోలేదు. నేను చీర ధరించి, చేతిలో కెమెరాతో కనిపిస్తే జోక్ చేస్తున్నానని జనం భావించేవారు. ఆ ప్రతికూల పరిస్థితులు కూడా నాకు కలిసొచ్చాయి. ఫలితంగా కీలకమైన ప్రాంతాలకు వెళ్లి ఫొటోలు తీసే అవకాశం నాకు లభించింది. నేను తీసిన ఫొటోలు పత్రికల్లో పబ్లిష్ అయ్యాక, జనానికి నా పని విలువ అర్థమైంది. నేను చేస్తున్న పని ఎలాంటిదో వాళ్లకు తెలిసొచ్చింది" అని హోమీ వ్యారావాలా చెప్పిన వ్యాఖ్యలను దల్డా-13 అనే డాక్యుమెంటరీలో పొందుపరిచారు.
హోమీ వ్యారావాలా తీసిన స్పెషల్ ఫొటోలు
ఇక 1941లో మాణిక్‌షాతో హోమీ వ్యారావాలాకు పెళ్లి జరిగింది. అనంతరం దిల్లీలోని బ్రిటీష్ హైకమిషన్‌లో హోమీ వ్యారావాలాకు ఉద్యోగ అవకాశం లభించింది. దీంతో వారిద్దరు 1942లో ముంబయి నుంచి దిల్లీకి వెళ్లిపోయారు. ఆ సమయానికి భారత స్వాతంత్ర్య సంగ్రామం అత్యంత కీలక దశలో ఉంది. ఈ తరుణంలో గాంధీజీ, నెహ్రూ, సర్దార్ పటేల్, చర్చిల్, లార్డ్ మౌంట్‌బాటన్, కస్తూర్బా, అబ్దుల్ గఫార్ ఖాన్, మహ్మద్ అలీ జిన్నా వంటి ప్రముఖుల ఫొటోలను తీయడం ద్వారా హోమీ వ్యారావాలా ఫేమస్ అయ్యారు. 1945 సెప్టెంబరు 2న రెండో ప్రపంచ యుద్ధం ముగిసే వరకు భారత్‌లోని ప్రధాన నగరాల్లో పౌర రక్షణ సమస్యలపై ఫొటోలు తీసే బాధ్యతను హోమీ వ్యారావాలాకు బ్రిటీష్ హైకమిషన్ ఇచ్చింది. మరోవైపు హోమీ వ్యారావాలా భర్త మాణిక్‌షా ఆన్ లుకర్ అనే మ్యాగజైన్‌లో పనిచేసేవారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, హోమీ వ్యారావాలా తీసిన నెహ్రూ, ఇందిరా గాంధీల ఫొటోలు యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. 1956లో లైఫ్ మ్యాగజైన్ కోసం సిక్కింలోని నాథు లా పాస్ నుంచి దలైలామా సంప్రదాయ దుస్తులలో భారతదేశంలోకి ప్రవేశిస్తున్న ఫొటోను హోమీ తీశారు. ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.
భర్త చనిపోగానే హోమీ రిటైర్
హోమీ వ్యారావాలా భర్త మాణిక్‌షా 1969లో చనిపోయారు. దీంతో 1970లో ఫొటో జర్నలిజం నుంచి హోమీ రిటైర్ అయ్యారు. ఫొటో జర్నలిజంలో నైతిక విలువలు పతనం కావడాన్ని చూసి ఆమె బాధపడ్డారు. అందుకే ఇంకా ఆ ప్రొఫెషన్‌లో కొనసాగడం సబబు కాదని హోమీ భావించారు. 1989లో క్యాన్సర్‌తో హోమీ వ్యారావాలా కుమారుడు ఫరూక్ మరణించారు. అనంతరం ఆమె గుజరాత్‌లోని వడోదరకు వెళ్లి, అక్కడే ఒక చిన్న ఫ్లాట్‌లో జీవితాన్ని గడిపారు. హోమీ వ్యారావాలా 2010లో తన విలువైన ఫొటోల కలెక్షన్‌ను దిల్లీలోని అల్కాజీ ఫౌండేషన్ ఫర్ ది ఆర్ట్స్‌కు విరాళంగా ఇచ్చారు. 2011లో ఆమెను భారత ప్రభుత్వం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. 98 సంవత్సరాల వయసులో వడోదరలో 2012 జనవరి 15న హోమీ వ్యారావాలా కన్నుమూశారు.
మరణించాక కూడా మర్చిపోని ప్రపంచం
మరణం అనంతరం 2012 జులై 6 నుంచి 2013 జనవరి 14 వరకు న్యూయార్క్‌లోని రూబిన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్‌లో హోమీ ఫొటోలతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు.
2017 డిసెంబరు 9న ఆమె 104వ జయంతి వేళ ప్రత్యేక డూడుల్‌ను గూగుల్ ప్రదర్శించింది. ఫస్ట్ లేడీ ఆఫ్ ది లెన్స్‌గా ఆమెను కీర్తించింది.

# అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం

"పెట్టుబడిదారి వ్యవస్థ అంతులేని లాభాల కోసం ఆయుధాలను తయారుచేస్తుంది. వాటితో పాటు శవపేటికలు కూడా అమ్ముడు పోవాలని చూస్తుంది. అందులో కూడా లాభాలు గడించాలని యుద్ధాలను తెచ్చిపెడుతుంది" అంటాడు కార్ల్‌మార్క్స్. సామ్రాజ్యవాదుల రక్తపిపాస, పెట్టుబడి లాభాపేక్ష లేకుండా మానవాళి చరిత్రలో జరిగే యుద్ధాలు దాదాపు అరుదు. ఈ యుద్ధజ్వాలల్లో సామాన్యులే సమిధలవుతారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ మీద దాడులు చేయడాన్ని చెప్పవచ్చు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకు తీవ్రమవుతున్నాయి. గంటగంటకూ పరిస్థితి మారిపోతుంది. యుద్ధోన్మాదంతో చెలరేగుతున్న అమెరికా, ఇజ్రాయిల్‌ను నియంత్రించేందుకు ఇరాన్ ప్రతిఘటన దాడులు చేస్తోంది. ఈ సందర్భంగా ఎప్పుడు ఏ యుద్ధం వచ్చినా గుర్తుకు వచ్చే కవిత– "యుద్ధం ముగుస్తుంది. నాయకులు షేక్‌హాండ్స్ ఇచ్చుకుంటారు. నవ్వుతూ ఫొటోలు దిగుతారు. ఒక ముసలితల్లి అమరుడైన యుద్ధవీరుడి కోసం ఎదురుచూస్తుంది. ఒక వివాహిత తనభర్త కోసం ఎదురుచూస్తోంది. పిల్లలు వీర యోధుడైన తమ తండ్రి కోసం ఎదురుచుస్తారు. మన దేశాన్ని ఎవరు అమ్మారో నాకు తెలియదు. కానీ, దీని మూల్యం చెల్లించే వారిని మాత్రం నేను చూశాను" మహమ్మద్ డార్విస్ (పాలస్తీనా కవి) స్వప్నాలు ఛిద్రమై? బతుకులు అస్తవ్యస్తమై? శిథిలమై? రోడ్డున పడ్డ బాధితులు ఎందరో! ఇంత జరిగినా కూడా మానవాళికి ముప్పు తొలగిందా? అంటే లేదనే చెప్పాలి. సామ్రాజ్యవాదం బరితెగింపే దీనికి కారణం. వ్యక్తిగత లాభాపేక్షతో, యుద్ధాలను తెచ్చిపెట్టుకొని, ఎన్నో ఏళ్లుగా మానవుడు సాధించిన ప్రగతి,నాగరికతలను మన చేతులతో మనమే నాశనం చేసుకుంటున్నాం. అణుబూచిని కారణంగా చూపి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, రక్షణ మంత్రి, మరో 44 మంది ఆర్మీ కీలక అధికారులు మరణించారు. ప్రతిగా ఆత్మ రక్షణలో భాగంగా ఇరాన్ అమెరికా, ఇజ్రాయిల్ పశ్చిమాసియాలోని సైనిక స్థావరాలపై భీకర దాడులు జరిపింది. దీంతో ప్రపంచమంతా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.శాంతి ఒప్పందాలు జరగని పక్షములో ప్రపంచం మరో పెనుముప్పును ఎదుర్కొక తప్పదు. ఇప్పటికే పచ్చిమాసియా అగ్నిగుండంగా మారింది. అమాయక ప్రజలు ముఖ్యంగా పసిపిల్లలు ఈ యుద్ధంలో చనిపోతున్నారు. ఇప్పటివరకు ఈ రెండేళ్లలో ఇజ్రాయిల్ మధ్య ప్రాచ్యంలోని వివిధ దేశాలపై వేల సంఖ్యలో దాడులు చేసింది. అమెరికా గత 132 సంవత్సరాలుగా ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ



'వస్తాదు'గా తయారై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. భద్రత,స్వేచ్ఛ పేరుతో ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుని, ఆ దేశాలలో తమను వ్యతిరేకించే పాలకులను తొలగించడంతో పాటు, ఆ దేశాల్లో కల్లోలాలు సృష్టిస్తున్నది.2025లో వెనిజులా అధ్యక్షుడిని ఖైదు చేయటం వరకు అదే ధోరణి. అదే బలుపు. అదే ఆధిపత్యం. 1893లో హవాయిలో రాచరికాన్ని కూలదోయటం మొదలు 2023లో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను పదవి నుండి తొలగించి, చంపటం, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, పాలస్తీనా పరిణామాలు మొత్తంగా అమెరికా ఇతర దేశాలలో సైనికు జోక్యం చేసుకున్న సందర్భాలు 150కి పైగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కన్ను పశ్చిమాసియాపై పడింది. అక్కడ ఉన్న చమురు, ఇతర వనరులు దోచుకోవటం లక్ష్యంగా పెట్టుకొని, పశ్చిమ ఆసియాలో తన కీలుబొమ్మ దేశంగా పాలస్తీనా భూభాగాలను ఆక్రమించి, 1948లో ఇజ్రాయిల్ అనే 'టెర్రరిస్ట్' దేశాన్ని ఏర్పాటు చేసింది. అప్పటినుండి పశ్చిమ ఆసియాలో రక్తపాతం సృష్టిస్తున్నది. పాలస్తీనాలో జాతి హననానికి కూడా కారణమైంది. ఇది అమెరికా రక్తచరిత్ర. పశ్చిమాసియాలో ముడి చమురు,ఆయిల్, గ్యాస్ లాంటి ఖనిజ వనరులు కలిగి ఉండటం, మంచి రవాణా మార్గాలు ఉండటం కారణంగా, ఈ ప్రాంతం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద మార్కెట్‌గా ఎదిగింది. ఎగుమతి దిగుమతులకు, ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టుగా ఉంది. దీని ప్రాముఖ్యత రిత్యా అమెరికా తన రాజకీయ ఆర్థిక అవసరాలు తీర్చుకోవటం కోసం ఈ మారణకాండను సృష్టిస్తున్నది. అమెరికా ప్రభుత్వం విదేశాలలో తనకు ఏమాత్రం అధికారం లేనిచోట తన అవసరాల కోసం, తనకు అనుకూల ప్రభుత్వాలను సృష్టించుకుని, పరాయి దేశాల మీద, ప్రభుత్వ నేతల మీద, ఆ దేశ ప్రజల మీద,ప్రజా సంస్కృతుల మీద దాడులు, యుద్ధాలు చేస్తోంది. అలాగే ఆయా దేశాల సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తుంది. అసలు అమెరికా పాలకుల విదేశాంగ నీతే అది. ఇతర దేశాలు, ప్రాంతాలు తమ రాజకీయ, ఆర్థిక అవసరాలు తీర్చాలని అనుకునే విదేశాంగ నీతి అమెరికాది. ఇదంతా బహుళజాతి సంస్థల, సామ్రాజ్యవాదం రాజకీయ ప్రయోజనాలు కాపాడే వ్యూహం. ప్రపంచంలో మరేదేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు.ప్రపంచంలోని వనరులు, సంపద మొత్తం అమెరికన్ బడా బాబులకు దక్కాలి. భూగోళం మీద ఏ మూలైన మనిషి నెత్తురు, చెమట సంపదగా మారి అది డాలర్‌గా వారి చెంతకు చేరాలనేదే అమెరికన్ కుటీల రాజనీతి. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం మూడు శతాబ్దాలలో కూలిపోయింది ఏమోగానీ, ఎప్పటికీ కూలిపోని రవి అస్తమించని అమెరికన్ కార్పొరేట్ సామ్రాజ్యాన్ని నెలకొల్పి కాపాడాలి– అందుకోసం ప్రపంచం మీద ఎంత ఆకలిని, రోగాన్ని, దు:ఖాన్ని, అసమానతలను, దోపిడీని, పీడనను హింసను రుద్దినా అదంతా అమెరికా విదేశాంగ నీతి అవుతుంది. ఈ దుర్మార్గం కోసం అమెరికా పాలకులు ఎంతో ఖర్చు చేస్తారు. ఎంతో నీచమైన ఆయుధాల వ్యాపారం చేస్తారు. ఈ ఆయుధాలు అమ్ముకోవడం కోసం దేశాల మధ్య యుద్ధాలు సృష్టిస్తారు. ఆయుధాల ఉత్పత్తి ఇక్కడ ప్రధాన పరిశ్రమ. అమెరికాను ఆయుధాల వ్యాపారులు శాసిస్తారు. అమెరికా నాటో కూటమి ద్వారా నిరంతరం యుద్ధాలు జరిగేటట్లు చేస్తారు. పేద ప్రజల రక్తంతో హోలీ ఆడుకుంటారు. ఇంత నీచమైన ఈ ప్రవృత్తి సామ్రాజ్యవాద సంస్కృతిది అని మనం గ్రహించాలి. నేడు పశ్చిమాసియాలో ప్రతి అంగుళం ప్రజల రక్తం,కన్నీరుతో తడిసింది. పాలస్తీనా ప్రజలు తమ మాతృభూమిలోనే నిర్వాసితులుగా మారి, జన్మభూమి విముక్తి కోసం పోరాడుతున్నారు ఈ పాపం అమెరికాదే. పాలస్తీనా జాతి హననం పట్ల ప్రపంచ పౌరసమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న లెక్కచేయ కుండా రక్తపాతం సృష్టిస్తుంది. ఇంత విధ్వంసానికి కారణమైన సామ్రాజ్యవాదం నశించాలి. సోషలిస్టు పోరాటాలు విజయవంతమై, సోషలిస్ట్ ఆర్థిక వ్యవస్థలు ఏర్పడటమే మానవాళి విముక్తికి మార్గం.

# మహిళల హక్కుల పట్ల అవగాహన ఏదీ?

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికం సహా అనేక రంగాల్లో మహిళల భాగ స్వామ్యాన్ని పెంచడంతో పాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారు. అయితే వందేళ్లుగా, ఈ వేడుకలు జరుపుకుంటున్నా, నేటికీ మహిళలు అనేక సమస్యల వలయలలో కొట్టుమిట్టాడుతునే ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్మిక ఉద్యమం నేపధ్యం ఉంది. 1908 సంవత్సరంలో మహిళలకు తక్కువ పని గంటలు, మెరుగైన ప్యాకేజీ, ఓటు హక్కు కోసం న్యూయార్క్ నగరంలో 15 వేల మంది మహిళలు భారీ ప్రదర్శన చేశారు. మహిళల ఈ డిమాండ్లకు సానుకూలమై, అమెరికాలోని సోషలిస్టు పార్టీ అధికారం లోకి వచ్చాక 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిం చాలన్న ప్రతిపాదన కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జ ర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం – శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును కల్పించిన నేపథ్యం ఉంది. మహిళలు ఈ సమ్మెకు దిగిన దినం అప్పట్లో రష్యాలో అనుసరించే జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం. అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అత్య ధిక దేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కొంటున్నారు.1975వ సంవత్సరం లోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించ టం ప్రారంభించింది. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. 2022 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్: "సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమాన త్వం"... అయితే మహిళ లపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతు న్నాయి. రాజ్యాంగం ఎన్నో హక్కు లు కల్పించినా వాటిపై అవగాహన లేక పోవడంతో మరింత అన్యా యాలకు గురవు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుసు కోవాల్సిన అవసరం ఉంది.భారతీయ మహిళలందరికిని సమానత్వం( నిబంధన14), వివక్ష లేకుండుట (నిబంధన 15(1), సమానావకాశాలు కల్పించడం (నిబంధన16), సమాన పనికి సమాన వేతనం (నిబంధన 39(డి), వీటితో బాటు స్త్రీలకు పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక నిబంధన లను అనుమతించడం (నిబంధన 15(3), మహిళల గౌరవానికి భంగం కల్గించే ఆచారాలను లేకుండా చేయడం(నిబంధన 51(ఎ) (ఇ), అంతేగాక మహిళలు చేసేపనులలో న్యాయపరమైన, మానవోచిత పరిస్థితులలో రక్షణ కల్పించడం, ప్రసూతి సమయంలో ఉపశ మనానికి (నిబంధన 42) మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యాంగా సవరణ ప్రకారం సదుపాయాలను అనుమ తించడం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయ వచ్చు. 376 సెక్షన్ కింద18 ఏళ్ల లోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపు లకు గురిచేస్తే వారిపై చర్య తీసుకు నేందుకు సెక్షన్ ఉపయోగ పడు తూ, ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్షపడుతుంది. 498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహించినా ఈ సెక్షన్ కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ – మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువు లను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షపడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బలప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376–బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్ల తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరిం చాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతం గా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.

# బహుజనుల ఆత్మగౌరవ పతాక

దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహిళల త్యాగాలు, భాగస్వామ్యాలు కూడా మరువ లేనివి. అలాగే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలోనూ ఒక త్యాగశీలి భాగస్వామ్యం చాలా మందికి తెలియనిది.ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝాన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికి ససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝాన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝల్కారీబాయి... ఝల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీబాయి.1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారంభించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షులుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది.హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవుకొవ్వును, పందికొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగుబాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపోయిన ఝాన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝాన్సీతో పాటు అన్నీ ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారత సిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝాన్సీరాణిని నిర్బంధించి ఝాన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారతనారీ క్షేత్రంలో మచ్చుతునక ఝాన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువ లేనిది. ఝల్కారీబాయి (నవంబరు 22, 1830 ? 1858) భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖపాత్ర పోషించింది. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధిగాంచిన 1857–58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమి పుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయకూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రు సేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టుముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పించుకుని కల్పి ప్రాంతంలో పోరాడుతున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీ లక్ష్మీబాయి నంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

## గల్ఫ్ బాధితులకు రక్షణ ఏదీ?

ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ దాడులతో పశ్చిమాసియా దేశాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. భీకర యుద్ధం జరుగుతున్న ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది భారతీయులు భిక్కుభిక్కుమంటూ దినమెక గండంగా గడుపుతున్నారు. గల్ఫ్ దేశాల్లో అత్యధికంగా యూఏఈ (దుబాయి)లో 43 లక్షలు, సౌదీ అరేబియాలో 27 లక్షలా 47 వేలు, ఖతార్, కువైట్..ఇలా ఆయా దేశాల్లో లక్షల సంఖ్యలో మన భారతీయులు ఉద్యోగ, ఉపాధి కోసం వలస వెళ్లినట్లు లెక్కలు చెబుతున్నాయి. నిత్యం మిస్సైళ్ల వర్షం కురుస్తున్న ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల్లోనూ యాభై వేల మంది వరకు భారతీయులున్నట్లు అంచనా. ఈ రెండు దేశాల్లో మరింత భయానక వాతావరణం నెలకొన్నట్లు స్పష్టమౌతుంది. రానున్న రోజుల్లో మరింత భీకర యుద్ధం జరిగే అవకాశాలున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. పొట్ట చేతపట్టుకుని గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయుల్లో ఎక్కువ మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో రోజు వారి కూలీగా చేరిన వారే ఎక్కువగా ఉన్నారు. షిప్పింగ్, పోర్టు కంపెనీల్లో భారతీయులు పనిచేస్తున్నారు. వారి పరిస్థితి ముందు నుయ్యి–వెనుక గొయ్యిలా మారింది. ఇప్పటికే దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు వార్తలొచ్చాయి. యుద్ధ వాతావరణంలో బయట పనులు చేయలేని పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో వారి జీవన మనుగడ అత్యంత క్లిష్టంగా మారినట్లు తెలుస్తోంది. స్వస్థలాల్లో అప్పులు చేసి గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయులకు ప్రస్తుత యుద్ధవాతావరణంలో మన ప్రభుత్వాల నుండి భరోసా లభించడం లేదు. ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులు తమ కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో యూఏఈ పాలకులు ప్రవాసీయులకు కొంత భరోసా కల్పిస్తున్నారు.

# మార్కెట్లోకి కల్తీ పుచ్చకాయలు..!



ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉండేట్లే ఉన్నాయి. ఇంకా ఏప్రిల్ నెల రాకముందే పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకు రసం వంటి చల్లని పానీయాలతో పాటు శరీరానికి చలువ చేసే పండ్లను ఎక్కువగా తీసుకుంటున్నారు. వేడి నుంచి ఉపశమనం కలిగించే అలాంటి పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు పీచు, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ ం, విటమిన్ అ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. అయితే ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుచ్చకాయను కొనేటప్పుడు అది సహజమైనదా? లేక కల్తీదా? అన్నది గుర్తించడానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఈూాంఎ) కొన్ని సులభమైన సూచనలు చేసింది. మార్కెట్‌లో పుచ్చకాయ కొనేటప్పుడు ముందుగా చిన్న ముక్క కట్ చేసి ఇవ్వమని అడగాలి. ఆ తర్వాత ఒక చిన్న కాటన్ బాల్ లేదా టిష్యూ పేపర్ తీసుకుని ఆ ముక్క లోపలి భాగాన్ని స్వల్పంగా రబ్ చేయాలి.రబ్ చేసిన తర్వాత కాటన్ లేదా టిష్యూ పేపర్ ఎరుపు రంగులోకి మారితే, ఆ పుచ్చకాయ కల్తీ చేసినదిగా భావించాలి.ఎందుకంటే అలాంటి సందర్భాల్లో పుచ్చకాయలో “ఎరిథ్రోసిన్” అనే రసాయనాన్ని ఇంజెక్ట్ చేసి ఎర్రగా కనిపించేలా చేస్తారు.ఈ రసాయనం కలిగిన పుచ్చకాయలు తినడం ఆరోగ్యానికి హానికరమని నిపుణులు చెబుతున్నారు.అదే సమయంలో టిష్యూ పేపర్ రంగు మారకపోతే, ఆ పుచ్చకాయ సహజమైనదిగా భావించవచ్చు.

# తీవ్ర ఎండలోనూ చల్లదనం కోరుకుంటున్నారా..?



వేడి వాతావరణంలో శరీరం చెమట రూపంలో ఎక్కువగా నీరు, ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. ఈ లోటును సమయానికి భర్తీ చేయకపోతే అలసట, తలతిరుగుడు, తలనొప్పి, వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి ఈ సీజన్‌లో శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచే సహజమైన, పోషకమైన ఆహారాలను ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం. వేసవి ప్రారంభమైన వెంటనే తీవ్రమైన సూర్యకాంతి, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వేడి గాలులు మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ కాలంలో సాధారణంగా కనిపించే సమస్యలు వడదెబ్బ, నిర్జలీకరణం (డీహైడ్రేషన్), అలసట, బలహీనత. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లేవారికి వేడి మరింత తీవ్రంగా అనిపిస్తుంది. అందుకే వేసవిలో ఆహారం, పానీయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. శరీరాన్ని లోపల నుంచే చల్లగా ఉంచే సహజమైన ఆహారాలను తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. వేడి వాతావరణంలో శరీరం చెమట రూపంలో ఎక్కువగా నీరు, ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. ఈ లోటును సమయానికి భర్తీ చేయకపోతే అలసట, తలతిరుగుడు, తలనొప్పి, వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి ఈ సీజన్‌లో శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచే సహజమైన, పోషకమైన ఆహారాలను ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఇక్కడ చెప్పాల్సింది సబ్జా గింజలు గురించి. వీటిని తులసి గింజలు లేదా ఫలూదా గింజలు అని కూడా అంటారు. ఇవి సహజంగా చల్లదనాన్ని కలిగించే గుణం కలిగి ఉండటంతో పాటు అనేక పోషకాలతో నిండి ఉంటాయి. చిన్నవిగా కనిపించినా ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరమైనవి. ముఖ్యంగా వేసవిలో వీటిని తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. సబ్జా గింజలను ఒక పోషకాల శక్తివంతమైన నిల్వగా భావిస్తారు. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది ? ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ప్రోటీన్, మెగ్నీషియం, కాల్షియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఇవి తక్కువ కేలరీలు కలిగి ఉండటంతో బరువు నియంత్రణలో కూడా సహాయపడతాయి. అదనంగా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఖనిజాలు కూడా ఇందులో లభిస్తాయి. ఆయుర్వేద నిపుణుల ప్రకారం, సబ్జా గింజలు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనవి. వేసవి కాలంలో వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. అలాగే కడుపును చల్లగా ఉంచి జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, బరువు తగ్గడంలో సహాయపడటం వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. తీవ్ర వేడిలో వడదెబ్బ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి కొంతవరకు సహాయపడతాయి.

# బాదం పప్పుల గురించి నిజాలు



బాదం పప్పులు అనగానే మనకు గుర్తొచ్చేది సూపర్ ఫుడ్. జ్ఞాపకశక్తి పెరగాలన్నా, చర్మం మెరవాలన్నా బాదం తినాలని పెద్దలు చెబుతుంటారు. కానీ అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లు.. ఆరోగ్యానికి మంచివి కదా అని వీటిని అపరిమితంగా తీసుకుంటే మాత్రం శరీరానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీ శరీరంలో కొన్ని అసాధారణ మార్పులు కనిపిస్తే బాదం మీకు సరిపడటం లేదని గుర్తించాలి. జీర్ణ సమస్యలు: బాదంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేసినప్పటికీ అధికంగా తీసుకోవడం వల్ల రివర్స్ అవుతుంది. రోజుకు పరిమితికి మించి బాదం తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే వీటినీ మితంగా తీసుకోవడం శ్రేయస్కరం. కిడ్నీలో రాళ్ల ప్రమాదం: బాదంపప్పులో ఆక్సలేట్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. శరీరంలో ఆక్సలేట్ పరిమాణం పెరిగితే, అది మూత్రపిండాల్లో పేరుకుపోయి రాళ్లుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు బాదానికి దూరంగా ఉండటం లేదా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.బరువు పెరిగే అవకాశం: బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌లాగా కుప్పలు కుప్పలుగా తింటే శరీరంలో కేలరీల శాతం పెరిగి, బరువు తగ్గడానికి బదులు పెరిగే అవకాశం ఉంటుంది. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారు రోజుకు 5-10 పప్పులకు మించి తినకూడదు. అలెర్జీల పట్ల అప్రమత్తత: కొంతమందికి నట్స్ అంటే అలెర్జీ ఉంటుంది. బాదం తిన్న తర్వాత చర్మంపై దద్దుర్లు, దురద, నోరు లేదా గొంతు వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అలెర్జీ ఉన్నవారు బాదం పప్పులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. విటమిన్-ఇ - పోషకాల లోపం: బాదంలో విటమిన్-ఇ సమృద్ధిగా ఉంటుంది. అయితే ఇది శరీరంలో ఎక్కువైతే రక్తం గడ్డకట్టే ప్రక్రియపై ప్రభావం చూపి, రక్తస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది. అలాగే బాదంలోని అధిక ఫైబర్ శరీరంలో కాల్షియం, ఇనుము, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాల శోషణను అడ్డుకుంటుంది. దీనివల్ల మీరు మంచి ఆహారం తీసుకున్నా శరీరానికి పోషకాలు అందక లోపాలు ఏర్పడవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల కోసం బాదం పప్పులను రోజుకు 10-15 మించకుండా తీసుకోవడం ఉత్తమం. వాటిని నేరుగా తినడం కంటే రాత్రిపూట నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తొక్క తీసి తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యం కోసం తినే ఆహారం హానికరంగా మారకుండా చూసుకోవడం మన బాధ్యత..

# ఇవి ఆకులు కాదు అమృత పత్రాలు



మునగ కాయలు తెలియని తెలుగు వారుండరు. సాంబర్ నుంచి రకరకాల వంటకాలు మునగ కాయలతో తయారు చేస్తారు. వీటితో తయారు చేసిన వంటకాలు రుచికి భలేగా ఉంటాయి. అంతేనా.. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఐరన్, కాల్షియం, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మునగ కాయలు తెలియని తెలుగు వారుండరు. సాంబర్ నుంచి రకరకాల వంటకాలు మునగ కాయలతో తయారు చేస్తారు. వీటితో తయారు చేసిన వంటకాలు రుచికి భలేగా ఉంటాయి. అంతేనా.. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఐరన్, కాల్షియం, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మునగ చాలా పోషకమైన మొక్క. వీటి కాయలే కాదు మునగ ఆకుల్లోనూ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. రోజువారీ ఆహారంలో సరైన పరిమాణంలో దీనిని చేర్చుకోవడం వల్ల క్రమంగా శరీరానికి బలం, రోగనిరోధక శక్తి లభిస్తుంది. మునగ ఆకుల పొడితో సూప్‌లు, స్మూతీలు, వంటకాలు చేసుకోవచ్చు. మునగ ఆకులలో ఇనుము, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి, ప్రోటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఈ మూలకాలు శరీరానికి బలాన్ని ఇస్తాయి. బలహీనతను తగ్గిస్తాయి. ఇది అలసటను తొలగిస్తుంది. ఈ మొక్క ఆకులు యాంటీఆక్సిడెంట్ భాగాలను కలిగి ఉంటాయి. ఇవి కాలుష్యం, ఒత్తిడి వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. ఇది తక్షణ ప్రభావాన్ని చూపదు. కానీ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనాలు పొందవచ్చు. మునగ ఆకులను తీసుకోవడం వల్ల టీ, కాఫీ లాగా తక్షణ శక్తి లభించదు. కానీ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల క్రమంగా ప్రయోజనాలు లభిస్తాయి. దీనిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచుతుంది.గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. మునగ ఆకులను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించుకోవచ్చు. మునగ ఆకుల్లోని పోషకాలు శరీరాన్ని లోపలి నుండి పోషిస్తాయి. తద్వారా చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# బిజినెస్

## బంగారంపై భారీ డిస్కౌంట్లు!



బంగారానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతటి డిమాండ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచంలో ఎక్కడ చూసినా బంగారంపై ప్రజలకు అపారమైన ఆసక్తి, పెట్టుబడిగా పెట్టాలనే నమ్మకం ఉంటుంది. అందుకే బంగారాన్ని ఎప్పటికీ విలువ తగ్గని ఆస్తిగా భావిస్తారు.అయితే ప్రస్తుతం జరుగుతున్న కొన్ని అనూహ్య పరిణామాలు బంగారం మార్కెట్‌లో అసాధారణ పరిస్థితులను సృష్టించాయి. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు, బంగారం వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా నిలిచిన ఆబీఎజీతిలో అనూహ్య మార్పులకు దారితీశాయి.సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు పెరుగుతూ ఉండగా, దుబాయ్‌లో మాత్రం బంగారంపై భారీ డిస్కౌంట్లు కనిపిస్తున్నాయి. యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోవడం, రవాణా వ్యవస్థ అంతరాయం కలగడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. తమ వద్ద నిల్వగా ఉన్న బంగారాన్ని ఎక్కువకాలం భద్రపరచడం ఖర్చుతో కూడుకున్నదిగా మారడంతో వ్యాపారులు తక్కువ ధరకే విక్రయించడానికి ముందుకు వస్తున్నారు. లండన్ మార్కెట్ ధరతో పోలిస్తే ఔన్సుపై సుమారు 30 డాలర్ల వరకు తగ్గింపుతో అమ్ముతున్నట్లు సమాచారం.ఎగుమతులు నిలిచిపోవడానికి కారణాలు.దుబాయ్ అనేది ఆసియా, ఆఫ్రికా దేశాలకు బంగారాన్ని శుద్ధి చేసి పంపించే ప్రధాన కేంద్రాల్లో ఒకటి. ప్రస్తుతం అక్కడ కొన్ని విమాన సర్వీసులను పాక్షికంగా నిలిపివేశారు. దీంతో బులియన్ ఎగుమతులు దాదాపు ఆగిపోయాయి.సాధారణంగా బంగారం రవాణాకు ప్రయాణికుల విమానాలనే ఎక్కువగా ఉపయోగిస్తారు. కానీ అవి అందుబాటులో లేకపోవడంతో సరుకు తరలింపులో అంతరాయం ఏర్పడింది.యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రవాణా ఖర్చులు దాదాపు 60 నుంచి 70 శాతం వరకు పెరిగినట్లు చెబుతున్నారు.ఇక భారత్ విషయానికి వస్తే, దేశానికి అవసరమైన బంగారంలో పెద్ద భాగం దుబాయ్ నుంచే దిగుమతి అవుతుంది. ప్రస్తుతం రవాణా అంతరాయం కారణంగా భారత్‌లో బంగారం సరఫరా కొంత తగ్గినట్లు కనిపిస్తోంది.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం




చిన్నపిల్లల్లో పెరుగుతున్న సోషల్ మీడియా వ్యసనం, సైబర్ బుల్లింగ్ మరియు మానసిక ఆరోగ్య సమస్యలను అరికట్టేందుకు ఇండోనేషియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించకుండా పరిమితులు విధిస్తున్నట్లు ఆ దేశ సమాచార, డిజిటల్ మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. మార్చి 28 నుండి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. టిక్‌టాక్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మరియు రోబ్లాక్స్ వంటి "అధిక రిస్క్" కలిగిన యాప్‌లలో 16 ఏళ్ల లోపు పిల్లల ఖాతాలను క్రమంగా నిలిపివేయనున్నారు. అశ్లీలత, సైబర్ బుల్లింగ్, ఆన్‌లైన్ మోసాలు మరియు ప్రధానంగా సోషల్ మీడియా వ్యసనం నుండి పిల్లలను రక్షించడమే లక్ష్యమని ఆ దేశ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. "ప్రారంభంలో ఇది కొంత అసౌకర్యాన్ని కలిగించవచ్చు. పిల్లలు ఫిర్యాదు చేయవచ్చు,

# ఒరాకిల్ సంస్థలో భారీ లేఆఫ్స్.. ఏకంగా 30,000 మంది ఉద్యోగులపై వేటు?




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక సంస్థలు తమ కంపెనీలలో ఉద్యోగులపై వేటు వేస్తున్న సంగతి తెలిసిందే. కానీ ప్రముఖ టెక్ దిగ్గజం ఒరాకిల్ ఏఐ కోసం చేసుకున్న ఒప్పందం కారణంగా భారీ లేఆఫ్స్ చేయాలని నిర్ణయించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం ఈ సంస్థ చరిత్రలోనే అతిపెద్ద పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఒరాకిల్ సంస్థలో సుమారు 30,000 మంది ఉద్యోగులను తొలగించే దిశగా అడుగులు వేస్తున్నట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో చేస్తున్న భారీ ఖర్చులు, ప్రస్తుతం సంస్థను తీవ్ర నగదు కొరత లోకి నెట్టడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ నెలలోనే ప్రారంభం కానున్న ఈ లేఆఫ్స్ ద్వారా సంస్థ వేల కోట్ల రూపాయలను ఆదా చేయాలని భావిస్తోంది.సామ్ ఆల్ట్‌మాన్‌కు చెందిన ాజూవనింఎ సంస్థతో కుదుర్చుకున్న వి300 బిలియన్ల భారీ భాగస్వామ్య ఒప్పందం ఒరాకిల్‌పై పెను భారాన్ని మోపింది. ఈ ఒప్పందంలో భాగంగా ఏఐ డేటా సెంటర్ల విస్తరణ కోసం ఒరాకిల్ గత రెండు నెలల్లోనే సుమారు వి58 బిలియన్ల కొత్త అప్పులు చేసింది. టెక్సాస్, విస్కాన్సిన్ వంటి ప్రాంతాల్లో భారీ డేటా సెంటర్ల నిర్మాణం కోసం చేస్తున్న ఈ వ్యయం వల్ల సంస్థ మొత్తం అప్పు ఇప్పుడు వి100 బిలియన్లకు పైగా చేరింది. ఏఐ మౌలిక సదుపాయాల కోసం చేస్తున్న ఈ మితిమీరిన ఖర్చులపై ప్రస్తుతం వాల్ స్ట్రీట్ ఇన్వెస్టర్లు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఒరాకిల్ పలు కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో ఉద్యోగుల తొలగింపు ద్వారా దాదాపు వి8 నుండి వి10 బిలియన్ల నగదును ఆదా చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. దీనితో పాటు తన క్లౌడ్ విభాగంలో నియామకాలను నిలిపివేయడమే కాకుండా, కొత్త కస్టమర్ల నుంచి 40 శాతం వరకు అడ్వాన్స్ పేమెంట్లను కోరుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితి వల్ల గత సెప్టెంబర్ నుండి ఒరాకిల్ స్టాక్ విలువ దాదాపు 54 శాతం పడిపోయి, సుమారు వి463 బిలియన్ల మార్కెట్ క్యాప్‌ను కోల్పోయినట్లు విశ్లేషకులు గుర్తించారు. మార్చి 10న విడుదల కానున్న ఆర్థిక ఫలితాల తర్వాత ఈ లేఆఫ్స్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

## ఎగుమతిదార్లకు అన్ని విధాలా మద్దతు



పశ్చిమాసియా సంక్షోభ ప్రభావాన్ని తట్టుకునేందుకు దేశీయ ఎగుమతిదార్లకు అన్ని రకాల విధాన, మద్దతు చర్యలను కేంద్రం చేపట్టనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ తెలిపారు. ఈ అంశాలను రోజువారీగా పరిశీలించేందుకు ఒక అంతర్ మంత్రిత్వ బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ వివరించారు. పశ్చిమాసియాకు సరకు పంపే క్రమంలో 40 అడుగుల కంటైనర్లపై యుద్ధ సర్‌ఛార్జీ కింద 4000 డాలర్ల వరకు అదనపు భారం విధిస్తున్నారని ఎగుమతిదార్లు చెబుతున్నారు. కొన్ని నౌకలు అంతర్జాతీయ జలాల్లోనే ఉండిపోయాయి. ఈ పరిణామాలు రవాణా రేట్లు, బీమా ప్రీమియాలను పెంచుతున్నాయి. పశ్చిమాసియా నుంచి 2025లో 98.7 బి. డాలర్ల (రూ.9 లక్షల కోట్లు) విలువైన వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంది. ఎగుమతులపై పడ్డ రవాణా వ్యయాలను ఎలా తగ్గించాలన్నదానిపై మంత్రిత్వ శాఖ సమాలోచనలు జరుపుతోందని గోయల్ తెలిపారు. ఎగుమతిదార్లకిచ్చే పన్ను మినహాయింపును రెమిషన్ ఆఫ్ డ్యూటీస్ అండ్ టాక్సెస్ ఆన్ ఎక్స్‌పోర్టెడ్ ప్రోడక్ట్స్ (ఆర్ఓడీటీఈపీ) కింద పెంచాలని, బీమా ప్రీమియం పెంచరాదని, కరోనా సమయం మాదిరిగానే రుణ పొడిగింపు వంటి చర్యలు చేపట్టాలని ఎగుమతిదార్లు విజ్ఞప్తి చేస్తున్నారు. మార్గం మధ్యలో ఉన్న కార్గోల మళ్లింపు లేదా వెనక్కి తీసుకువచ్చేందుకు కస్టమ్స్ మద్దతు కావాలని పేర్కొన్నారు. ఆర్‌బీఐ నుంచి చెల్లింపు సర్దుబాట్లూ కోరుతున్నారు.

## ఇంధన కొరతతో గుజరాత్‌లో 50 సంస్థల మూత

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలు గుజరాత్‌లోని ప్రముఖ మోర్బీ సిరామిక్ పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టాయి. ఇంధన సరఫరాలో ఏర్పడిన తీవ్ర అంతరాయం కారణంగా మోర్బీలోని మొత్తం 600 సిరామిక్ యూనిట్లలో ఇప్పటికే సుమారు 50 యూనిట్లు తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. మరికొన్ని పాక్షికంగా పని చేస్తోన్నాయి. యుద్ధ ప్రభావంతో ఆర్-ఎల్ఎన్జి సరఫరాకు ఆటంకాలు కలగడంతో గుజరాత్ గ్యాస్ సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్లు పారిశ్రామిక వినియోగదారులతో కుదుర్చుకున్న ఒప్పందాలపై ఫోర్స్ మెజ్యూర్ క్లాజును ప్రయోగించాయి. ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కూడా ప్రోపేన్ సరఫరాను నిలిపివేసింది. సిరామిక్ తయారీలో 70 నుండి 80 శాతం వరకు ప్రోపేన్‌పైనే ఆధారపడటంతో ఈ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది.హార్మూజ్ జలసంధి వద్ద ఇంధన రవాణా నిలిచిపోవడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణమని మోర్బీ సిరామిక్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ కిమ్జి కుందారియా పేర్కొన్నారు. ప్రస్తుతం పరిశ్రమ వద్ద ఉన్న నిల్వలు కొన్ని గంటల నుండి గరిష్టంగా పది రోజులకు మాత్రమే సరిపోతాయని.. గుజరాత్ గ్యాస్ కూడా గత నెల వినియోగంలో కేవలం సగం మాత్రమే సరఫరా చేస్తామని ప్రకటించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరో వారం లేదా పది రోజుల పాటు కొనసాగితే.. మోర్బీలోని మొత్తం సిరామిక్ పరిశ్రమ మూతపడే ప్రమాదం ఉందని తయారీదారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది.

# కప్పు కొడితే.. మరో చరిత్రే!




ఒకే ఒక్క మ్యాచ్ గెలిస్తే చాలు.. చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. టీమ్ఇండియాతోపాటు కెప్టెన్ సూర్య కూడా అరుదైన రికార్డును ఖాతాలో వేసుకొనే సువర్ణావకాశం. అది సాధ్యం కావాలంటే మాత్రం అహ్మదాబాద్‌లో కివీస్ అనే అడ్డంకిని అధిగమించాల్సిందే.

టీ20 ప్రపంచ కప్ 2026 మెగా టోర్నీ ఫైనల్‌కు చేరుకుంది. టైటిల్ కోసం టీమ్ఇండియా - న్యూజిలాండ్ జట్లు సిద్ధం. అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎందుకంటే ఈ పిచ్ భారత జట్టుకు కొరకరాని కొయ్యగా మారింది. గత వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లోనూ చేదు అనుభవం ఎదురైంది. అప్పటి వరకూ అజేయంగా వచ్చిన మనకు ఫైనల్‌లో మాత్రం ఎదురుదెబ్బ తగిలింది. పొట్టి కప్‌లోనూ సూపర్-8 మ్యాచ్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఆ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ఫైనల్‌లో బరిలోకి దిగాల్సిన సమయమిదే. ఇందులో గెలిస్తే అత్యధిక సార్లు టీ20 ప్రపంచ కప్‌ను నెగ్గిన తొలి జట్టుగా టీమ్ఇండియా నిలుస్తుంది. ఇప్పటి వరకు భారత్ మూడుసార్లు ఫైనల్‌కు చేరుకొని.. రెండుసార్లు ఛాంపియన్‌గా అవతరించిన సంగతి తెలిసిందే. గత తొమ్మిది ఎడిషన్లలో భారత్, వెస్టిండీస్, ఇంగ్లాండ్ మాత్రమే రెండేసి సార్లు చొప్పున విజేతగా నిలిచాయి. శ్రీలంక, పాకిస్థాన్, ఆస్ట్రేలియా ఒక్కోసారి సొంతం చేసుకున్నాయి. ఈసారి నెగ్గితే.. మూడో కప్ టీమ్ఇండియా ఖాతాలో పడినట్లు అవుతుంది.

**గత ఫైనల్స్‌లో ఏం జరిగిందంటే?**

తొలిసారి 2007లో పాకిస్థాన్‌తో భారత్ ఫైనల్‌లో తలపడింది. ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ (75) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 158 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన పాక్‌ను 152 రన్స్‌కే కట్టడి చేసి భారత్ విజయం సాధించింది.

రెండోసారి భారత్ ఫైనల్‌కు చేరింది 2014 ఎడిషన్‌లోనే. విరాట్ కోహ్లి (77) దూకుడుగా ఆడినప్పటికీ భారత్ 130/4 స్కోరు మాత్రమే చేయగలిగింది. అనంతరం ఛేదనలో శ్రీలంక 17.5 ఓవర్లలో టార్గెట్‌ను పూర్తి చేసి విజేతగా నిలిచింది.

పదేళ్ల తర్వాత భారత్ రోహిత్ సారథ్యంలో టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఛాంపియన్‌గా అవతరించింది. మరోసారి కోహ్లి (76) దూకుడుగా ఆడటంతో దక్షిణాఫ్రికాకు 177 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. బుమ్రా (2/18) రాణించాడు. ఆఖరి ఓవర్‌ను హార్దిక్ పాండ్య కట్టుదిట్టంగా సంధించాడు. డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను ప్రస్తుత కెప్టెన్ సూర్య అద్భుతంగా ఒడిసిపట్టి.. టైటిల్ దక్కడంలో కీలక పాత్ర పోషించారు.

ధోనీ సరసన సూర్య చేరొచ్చు..

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ నాయకత్వంలో భారత్ తొలిసారి విజేతగా నిలిచింది. ఐసీసీ 2007లో తొలిసారి టీ20 ప్రపంచ కప్‌ను నిర్వహించింది. అరంగేట్ర ట్రోఫీనే ఎలాంటి అంచనాల్లేకుండా టీమ్ఇండియా సొంతం చేసుకుంది. ధోనీ మొదటిసారి సారథ్యం వహించి జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ కూడా టీమ్ఇండియాకు టైటిల్‌ను అందిస్తే ధోనీ సరసన చేరతాడు. మెగా టోర్నీ బరిలోకి దిగి తొలిసారి కెప్టెన్సీలో టైటిల్‌ను అందించినవాడిగా సూర్య ఘనత సాధిస్తాడు. రోహిత్ శర్మ నాయకత్వంలోనూ భారత్ 2024 టీ20 ప్రపంచ కప్ టైటిల్ విజేతగా నిలిచింది. అయితే, అంతకుముందు 2022 టోర్నీలోనూ టీమ్ఇండియాకు రోహిత్ కెప్టెన్‌గా ఉన్నాడు. సెమీస్‌లోనూ ఇంటిముఖం పట్టింది. ఇక్కడ మరొక విషయంలోనూ భారత్ ఘనత సాధించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఆతిథ్య దేశం కప్ నెగ్గిన చరిత్ర టీ20 ప్రపంచ కప్‌నకు లేదు. ఆ రికార్డునూ చెరిపేసే సదావకాశం ఇదే.

# ఆసీస్‌తో ఏకైక టెస్టు.. కష్టాల్లో భారత మహిళా జట్టు



ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ఏకైక పింక్‌బాల్ టెస్టులో భారత మహిళా జట్టు కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో 125 పరుగుల లీడ్ సాధించిన ఆసీస్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. రెండో రోజు ఆట ముగిసేసమయానికి రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 6 వికెట్ల నష్టానికి 105 పరుగులు చేసింది. క్రీజ్‌లో ప్రతీకా రావల్ (43లి), స్నేహ్ రాణా (14లి) ఉన్నారు. టీమ్ఇండియా ఇంకా 20 పరుగులు వెనుకబడే ఉంది. స్మృతి మంధాన (2), షెఫాలీ వర్మ (5) తీవ్రంగా నిరాశపరిచారు. జెమీమా రోడ్రిగ్స్ (14), హర్మన్ ప్రీత్ కౌర్ (11), దీప్తి శర్మ (9) కూడా ఎక్కువ పరుగులు చేయలేదు. రిచా ఘోష్ (0) డకౌట్‌గా పెవిలియన్‌కు చేరింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా ప్రతీకా మాత్రం నిలకడగా పరుగులు రాబట్టింది. ఆసీస్ బౌలర్లలో హామిల్టన్ 3, అన్నాబెల్ సదర్లాండ్ 2, బ్రౌన్ ఒక వికెట్ పడగొట్టారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 323 పరుగులకు ఆలౌటైంది. టీమ్ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో 198 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.




# అమ్మే అసలైన స్ఫూర్తి!

బాల్యం నుంచీ అన్ని రకాలుగా అండగా నిలిచిన తన తల్లే.. తనకు స్ఫూర్తి అని చెబుతున్నది రకుల్‌ప్రీత్ సింగ్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాజాగా, ఓ జాతీయ మీడియాతో మాట్లాడింది. జీవితంలో తనకు ప్రేరణగా నిలిచిన మహిళల గురించి ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. నేటితరం మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారనీ, ప్రతిరంగంలోనూ బలమైన ప్రభావాన్ని చూపుతున్నారనీ పేర్కొన్నది. “మన చుట్టూ ఉన్న మహిళలను అభినందించడం, వారి విజయాలను గుర్తించడం, వారి కలలకు మద్దతుతోపాటు బలాన్ని కూడా అందివ్వడమే.. మహిళా దినోత్సవ ఉద్దేశం” అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నది. ఇక స్ఫూర్తిదాయకమైన మహిళలతో సమయం గడపడమే తనకు అత్యంత ఇష్టమైన వ్యాపకాల్లో ఒకటని వెల్లడించింది. ఈ సందర్భంగా ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. తన తల్లే తనకు ప్రేరణ అని చెప్పుకొచ్చింది. “మా అమ్మే నాకు స్ఫూర్తి. నా బలం. ఆమే నాకు అతిపెద్ద ప్రేరణ. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సానుకూలంగా ఉండటాన్ని మాకు బాల్యం నుంచే నేర్పించింది” అంటూ తల్లి గురించి తెలియజేసింది. ఆమెవల్లే ఈరోజు తాను ఈస్థితిలో ఉన్నాననీ వెల్లడించింది. “మా అమ్మ చిన్నప్పటి నుంచే నాకు కష్టపడి పనిచేయడం, నన్ను నేను నమ్ముకోవడం నేర్పింది. ఎల్లప్పుడూ నాపై ఎంతో నమ్మకం ఉంచేది. నేను కూడా ఆమె నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నా! ఇక మా అమ్మ ప్రతి బాధ్యతనూ ఎంతో దయతో నిర్వహించేది. అందుకే.. ఎన్నో విషయాల్లో నాకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది” అంటూ చెప్పుకొచ్చింది.




# ‘ద్రోణ’లో బికినీ అందుకే వేశాను

చాలా సంవత్సరాల క్రితం ప్రియమణి, నితిన్ హీరోగా రూపొందిన ద్రోణ అనే చిత్రంలో హీరోయిన్గా నటించింది. ఈ సినిమా సమయంలో టాలీవుడ్ ఇండస్ట్రీలోని హీరోయిన్లు పెద్దగా బికినీ సన్నివేశాలు చేసేవారు కాదు.అలాంటి సమయంలో ద్రోణ చిత్రంలో ప్రియమణి బికినీ వేసుకుంది. దానితో ఆ టైంలో ఈ విషయం చాలా పెద్ద న్యూస్ అయింది. అలాగే ప్రియమణికి కూడా ఈ సినిమా ద్వారా మంచి గుర్తింపు వచ్చింది. తాజాగా ఈ బ్యూటీ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించి, దర్శకత్వం వహించిన సరస్వతీ చిత్రంలో కీలకమైన పాత్రలో నటించింది.ఈ సినిమా ఈరోజు విడుదలైంది. ఈ సినిమా విడుదల సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ తో పాటు ప్రియమణి కూడా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో భాగంగా ద్రోణ సినిమాలో బికినీ వేయడం గురించి ఆమె ఓపెన్ అయింది. తాజాగా ప్రియమణి మాట్లాడుతూ... “చాలా సంవత్సరాల క్రితం నేను ద్రోణ సినిమాలో స్విమ్ సూట్ వేశాను. కామన్ గా మనం స్విమ్ చేయడానికి వెళ్లేటప్పుడు చీర కట్టుకొని వెళ్లలేము, స్విమ్ సూట్ వేసుకొని వెళ్ళాలి. ఆ సినిమా సమయంలో దర్శకుడు మీరు స్విమ్ సూట్ వేసుకుంటారా అని అడిగారు, నాకు ఇందులో పెద్దగా ఏముంది వేసేద్దాం అని అనుకున్నాను, అలాగే చేశాను. మనం ఫారన్ కంట్రీస్ కి వెళ్ళినప్పుడు అక్కడ ఎంతోమంది స్విమ్ సూట్ వేసుకొని ఉంటారు, నాకు సినిమాలో కూడా స్విమ్ సూట్ వేసుకోవడం అలాగే అనిపించింది” అని ఈమె చెప్పుకొచ్చింది. ఇకపోతే ప్రస్తుతం ప్రియమణి చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. చిరంజీవి, బాబి కాంబోలో తెరకెక్కబోయే సినిమాలో కూడా ప్రియమణి హీరోయిన్గా కనిపించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



# ‘మంత్ర’లో చార్మి 15 నిమిషాలే ఉంటుంది

ప్రముఖ నటుడు శివాజీ తాజాగా సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని అనే చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడమే కాకుండా ఈ సినిమాను నిర్మించాడు. ఇందులో లయ హీరోయిన్గా నటించింది. ఈ సినిమా ఈరోజు అనగా మార్చి 6వ తేదీన థియేటర్లలో విడుదలైంది. మొదటగా ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఈ సినిమాను ఓటీటీలో కాకుండా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సినిమా విడుదల సందర్భంగా శివాజీ వరుసగా అనేక ఇంటర్వ్యూలలో పాల్గొంటూ వస్తున్నాడు. అందులో భాగంగా తనకు సంబంధించిన అనేక విషయాలను కూడా ఈయన తెలియజేస్తున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో భాగంగా మీరు చాలా సంవత్సరాల క్రితం చార్మి ప్రధాన పాత్రలో రూపొందిన ‘మంత్ర’లో నటించారు కదా? అనే ప్రశ్న ఎదురయింది. దానికి ఆయన చార్మి ప్రధాన పాత్రలో నటించిన సినిమా కాదు, అది నా సినిమా. అందులో చార్మి పాత్ర కేవలం 15 నుండి 20 నిమిషాలు మాత్రమే ఉంటుంది. సినిమాలో మొత్తం నేనే కనబడతాను. ఆ సినిమా విడుదలకు ముందు ఆ మూవీ యూనిట్ వారు నా పాత్రను పెద్దగా ఫోకస్ కాకుండా చూడాలనుకున్నారు, అది సక్సెస్ అయ్యింది. ఇక మంత్ర సినిమాతోనే తెలుగు సినీ పరిశ్రమలో హర్రర్ ప్లస్ కామెడీని మిక్స్ చేశారు. ఆ సినిమా కంటే ముందు ఆ జోనర్ లో తెలుగులో ఒక్క సినిమా కూడా రాలేదు. అప్పట్లో మంత్ర చిత్రం అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది అని శివాజీ తాజాగా చెప్పుకొచ్చాడు.



# ఆ పాత్ర మిస్సయ్యాను

నటనలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న యాక్టర్ లయ. సినిమాలకు టాటా చెప్పి అమెరికాలో స్థిరపడింది. ఇటీవలే మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. నటుడు శివాజీతో కలిసి.. ‘సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని’ అంటూ ఫ్యామిలీ థ్రిల్లర్‌తో థియేటర్లలో సందడి చేస్తున్నది. ఈ సందర్భంగా లయ పంచుకున్న కబుర్లు ఇవి.. నా కూతురు శ్లోకాకు నాలాగే యాక్టింగ్ అంటే ఇష్టం. గతంలో రవితేజ నటించిన ‘అమర్ అక్బర్ ఆంటోని’ సినిమాలో ఇలియానా చిన్నప్పటి పాత్రలో నటించింది. సినిమాల్లో రాణించాలనే ఆలోచనతో ఉన్నది. అవకాశం వస్తే తనూ మీ ముందుకు వస్తుంది. ‘సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని’ సినిమాలో పాయ అంటూ సాగే పాట విని ఆశ్చర్యానికి గురయ్యాను. నిజంగా నాకు ఆ సమయంలో పాయ అంటే తెలియదు. ‘ఆ మాత్రం కూడా తెలియదా!’ అని మీరు అనుకోవచ్చు కానీ నాకు నిజంగా తెలీదండి. ఆ తరువాత తెలుసుకున్నా.. పాయ అంటే ఓ నాన్‌వెజ్ వంటకం అని. అరవింద సమేత సినిమాలో జగపతిబాబు భార్య పాత్ర చేయమని ఆఫరొస్తే అది మరీ చిన్నరోల్ అని భావించి తిరస్కరించాను. సినిమా విడుదలయ్యాక తెలిసింది నేను చేసిన తప్పేమిటో? చాలా పవర్‌ఫుల్ రోల్ మిస్స్ అయ్యాను అని బాధపడ్డాను. పూర్తి కథ వినకుండానే ఆ పాత్రను వదులుకున్నందుకు పశ్చాత్తాపడ్డాను. ఇలాంటి తప్పుడు నిర్ణయాల వల్ల సూపర్‌హిట్ సినిమాల్లో అవకాశాలు కోల్పోయాను. ఒకసారి హైదరాబాద్‌లో విహారయాత్రకు వెళ్లినప్పుడు అక్కినేని కుటుంబరావు టీమ్ నన్ను చూశారు. వాళ్లు తీయబోయే ‘భద్రం కొడుకో’ సినిమాలో బాలనటిగా చేయమని అడిగారు. నేనూ ఇష్టంతో నటించా. ఆ తరువాత రాఘవేంద్రరావు నిర్వహించిన జెమినీ టీవీ స్టార్ 2000 కంటెస్ట్ ద్వారా ఇండస్ట్రీలోకి వచ్చా. ఆ పోటీలో శివాజీ కూడా పాల్గొన్నారు. అప్పటినుంచే మా ఇద్దరికీ పరిచయం ఏర్పడింది. శివాజీతో కలిసి ‘మిస్సమ్మ, అదిరిందయ్యా చంద్రం, టాటా బిర్లా మధ్యలో లైలా’ సినిమాల్లో చేశాను. ఆయనతో పనిచేయడం ఎంతో ఈజీ. నటనకు స్వేచ్ఛనిచ్చే తెలుగు హీరోల్లో బాలకృష్ణగారి రూటే సపరేట్. ఆయనతో కలిసి నటించిన విజయేంద్ర వర్మ సినిమా ఎంతో ప్రత్యేకం.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com